

RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

తెలంగాణ తల్లి


వివిధ పార్టీలకు రాజీనామా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో 30 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరిక

2

వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239

కరీంనగర్ సపుంటి:17 సంచిక:67 ఎడిటర్. బి. వెంకన్న సోమవారం,జూన్23,2025 పేజీలు:12 వెల: రూ.5/-

## అందుకేనా సిఫారసు చేసింది..

పాకిస్తాన్ తీరుపై మండిపడ్డ అసదుద్దీన్ ఓవైసి



**హైదరాబాద్, జూన్ 22, తెలంగాణ పత్రిక**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను నోబెల్ శాంతి పురస్కారానికి పాకిస్తాన్ సిఫారసు చేయడంపై ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ మండిపడ్డారు. ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య వివాదంలో అమెరికా ప్రవేశించడంపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. 'పాకిస్తాన్ ట్రంప్‌ను శాంతి పురస్కారానికి సిఫారు చేసింది అందుకేనా? అంటూ ప్రశ్నించారు. పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ అమెరికా అధ్యక్షుడితో భోజనం చేసింది అందుకేనా? ఈరోజు అవన్నీ బహిర్గతమయ్యాయి' అని వ్యాఖ్యానించారు. ఇరాన్ అణుస్థావరాలపై అమెరికా దాడి చేయడాన్ని ఖండించారు. ఇది అంతర్జాతీయ చట్టం, యూఎస్ చార్టర్‌ను ఉల్లంఘించడమేనన్నారు. ఇలా చేయడం ద్వారా రాబోయే ఐదేళ్లలో ఇరాన్ అణ్వస్త్ర దేశంగా మారుతుందని తాను ఖచ్చితంగా అనుకుంటున్నానన్నారు. ప్రస్తుతం చాలా గల్ఫ్ దేశాలు సైతం తమకు అణ్వాయుధ సామర్థ్యం అవసరమని భావిస్తాయన్నారు. 16 మిలియన్లకుపైగా భారతీయులు గల్ఫ్, మధ్యప్రాశ్చంలో నివసిస్తున్నారని మనం గుర్తుంచుకోవాలన్నారు. ఆ ప్రాంతంలో యుద్ధం జరిగితే.. దురదృష్టవశాత్తు అది జరిగే అవకాశం ఉందని.. అది అక్కడ నివసిస్తున్న భారతీయులపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. ఈ అరబ్ దేశాలు, గల్ఫ్ దేశాలన్నింటిలో భారతీయ కంపెనీల పెట్టుబడులు, విదేశీ పెట్టుబడుల్లో ఎక్కువ భాగం ఈ ప్రాంతం నుంచే వస్తాయన్నారు. ఇరాన్ వద్ద అణ్వాయుధాలు ఉన్నాయనేది కేవలం పుకారేనన్నారు. అమెరికా చేసిన ఈ దాడి పాలస్తీనియన్లను ఊచకోత కోయబోతున్న నెతన్యాహుకు సహాయపడిందని అసదుద్దీన్ ఒవైసీ విమర్శించారు.

# ఫోన్ ట్యాపింగ్‌కు కేసీఆర్‌దే బాధ్యత



**హైదరాబాద్ జూన్ 22, తెలంగాణ పత్రిక**
తెలంగాణ రాజకీయాల్లో మరోసారి తీవ్ర దుమారం రేగింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఫోన్ల ట్యాపింగ్‌కు సంబంధించి సంచలన ఆరోపణలు వెలువడ్డాయి. తెలంగాణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. మహేశ్ గౌడ్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన ఈ అక్రమాలకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ లదే పూర్తి బాధ్యత అని, వారి ప్రమేయం, కనుసన్నలతోనే ఈ మొత్తం వ్యవహారం నడిచిందని ఆయన తీవ్రంగా ఆరోపించారు. ఈ కుంభకోణంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరూ చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సిందేనని, దోషులు ఎంతటి వారైనా జైలుకు వెళ్లడం ఖాయమని ఆయన మాట్లాడిన హెచ్చరించారు. హైదరాబాద్‌లో మీడియాతో

మిగతా 2వ పేజిలో..

## పంచాయతీ కార్యదర్శులను క్రమబద్దీకరించాలి



**హైదరాబాద్ జూన్ 22, తెలంగాణ పత్రిక :**
గ్రామాల్లో కుంటుపడిన పారిశుద్ధ్యం, మాజీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శుల పెండింగ్ బిల్లుల చెల్లింపు, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల క్రమబద్దీకరణ, ఇతర సమస్యల గురించి మంత్రి సీతక్కకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు లేఖ రాశారు.
గ్రామాల సమగ్ర అభివృద్ధిలో భాగంగా 2019లో నాటి సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం 9,350 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులను నియమించింది. ప్రభుత్వ ఆదేశానుసారం గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం వారు ఎంతో శ్రమించారు. గ్రామ పంచాయతీలకు సకాలంలో నిధులు మంజూరు చేయడం, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, గ్రామ పంచాయతీ అధికారుల కృషి వల్ల తెలంగాణ గ్రామాలు అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా నిలిచాయి. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పరిస్థితులు ఇందుకు భిన్నంగా మారాయి. నిధులు విడుదల లేకపోవడంతో గ్రామ పంచాయతీల అభివృద్ధి ఎక్కడిక్కడే నిలిచిపోయింది. పారిశుద్ధ్యం పడకేసింది. వీధి దీపాల నిర్వహణ లేక పల్లెలు అంధకారంలో ఉంటున్నాయి. చివరకు బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ట్రాక్టర్లలో డీజిల్ పోయించలేక, ఆర్టీఏ టాక్స్ కట్టలేక

మిగతా 2వ పేజిలో..

## యూపీఏ హయాంలో రిమోట్ కంట్రోల్ ప్రభుత్వం: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



**సికింద్రాబాద్ జూన్ 22, తెలంగాణ పత్రిక :** యూపీఏ హయాంలో రిమోట్ కంట్రోల్ ప్రభుత్వం ఉండేదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సికింద్రాబాద్‌లో ఎంపీ ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వికసిత భారత్ సంకల్ప సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. మోదీ నేతృత్వంలో అద్భుత, సమర్థవంతమైన పరిపాలన అందిస్తున్నామన్నారు. ప్రజల ఆకాంక్షలు, ఆశలకు అనుగుణంగా భాజపా పాలిస్తోందని చెప్పారు. "కాంగ్రెస్ హయాంలో ఎక్కడ చూసిన అవినీతి వార్తలే. దేశంలో అవినీతి ప్రభుత్వం ఉండవద్దని 2014లో భాజపాని అద్భుత మెజార్టీతో గెలిపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పాకిస్థాన్ ఆడిందే ఆట.. పాడిందే పాటగా ఉండేది. దేశంలోని పలు ప్రాంతాలను ఉగ్రవాదులు నాశనం చేశారు. హైదరాబాద్‌లోనూ పాక్ ఉగ్రవాదులు రక్తపాతం సృష్టించారు.

## పిసిసి అధ్యక్షుడికి ఘనంగా స్వాగతం పలికిన షబ్బీర్

2

## మూడు రోజుల పాటు వర్షాలు

**హైదరాబాద్ జూన్ 22, తెలంగాణ పత్రిక**
తెలంగాణలో రాబోయే కొన్ని రోజులు వాతావరణ పరిస్థితులు అస్థిరంగా ఉంటాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. జూన్ 22 నుండి 25 వరకు రాష్ట్రంలో మెరుపులు, బలమైన గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరిక జారీ చేసింది.
ఈ సమయంలో రాష్ట్రంలో ఉరుములు, ఈదురుగాలులతో పాటు మోతాదైన వర్షాలు పడే అవకాశం ఉంది. అయితే, భారీ లేదా అతి భారీ వర్షాల హెచ్చరిక ఇప్పటివరకు లేదు. అయినప్పటికీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.
రాష్ట్రంలో ఉరుములు, ఈదురుగాలులతో పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారలు పేర్కొన్నారు. అయితే, భారీ లేదా అతి భారీ వర్షాల కురుస్తాయని హెచ్చరిక లేనప్పటికీ.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.
దేశంలోని దక్షిణ, మధ్య ప్రాంతాలలో చురుగ్గా ఉండే ద్రవిడ రుతుపవనాల ప్రభావం కారణంగా ఈ వాతావరణ మార్పులు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు. ముఖ్యంగా సాయంత్రం వేళల్లో మెరుపులు, బలమైన గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. జూన్ 26 నుండి వర్షపాతం తగ్గే సూచనలు ఉన్నాయని వెల్లడించింది. అయితే, ప్రజలు స్థానిక వాతావరణ సమాచారాన్ని పర్యవేక్షించి అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## అధికారులనే బలి చేసి కేసీఆర్.. కుటుంబాన్ని కాపాడతామంటే ఎలా?: బండి సంజయ్



**కరీంనగర్: జూన్ 22, తెలంగాణ పత్రిక** కాళేశ్వరం అంశంలో భాజపాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ కుటుంబానికి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రక్షణ కవచంగా మారిందని విమర్శించారు. ఆ రెండు పార్టీలు నాణేనికి బొమ్మా బొరుసు లాంటివని ఎద్దేవా చేశారు. కేసీఆర్ అవినీతికి పాల్పడ్డారని ఆధారాలున్నా అరెస్టు చేయడం లేదన్నారు. "కాళేశ్వరం.. కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంగా మారిందన్నది వాస్తవం. ఇది పూర్తి అవినీతిమయమైన ప్రాజెక్టు. రూ.38 వేలకోట్ల ప్రాజెక్టును రూ.1.2 లక్షల కోట్లకు పెంచారు. కాళేశ్వరం కోసం పనిచేసిన కొందరు అధికారులు రూ.వందల కోట్లు సంపాదించారు. అధికారులనే బలి చేసి కేసీఆర్ కుటుంబాన్ని కాపాడతామంటే ఎలా?ఊసరవెల్లిలా విధానాలు మార్చుకునే పార్టీ మాది కాదు. వారసత్వ రాజకీయాలకు భాజపా వ్యతిరేకం. అదే కోవకు చెందిన భారాసతో కలిసి ఎలా వెళ్తాం? కవిత అరెస్టు కాకుండా ఉండేందుకు భారాసను భాజపాలో కలిపేందుకు యత్నించారు. ఆ ప్రతిపాదనలను తిరస్కరించాం" అని బండి సంజయ్ తెలిపారు.

## కులమతాలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు: మంత్రి పొంగులేటి



**నకిరేకల్: జూన్ 22, తెలంగాణ పత్రిక**
భారాస హయాంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇస్తామని ఇవ్వలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. మొదటి విడతలో తమ ప్రభుత్వం 4.50లక్షల ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించిందన్నారు. నల్గొండ జిల్లా నకిరేకల్‌లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. "ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇళ్లు ఇస్తున్నాం. కులమతాలకు అతీతంగా కేటాయిస్తున్నాం. ఎన్నికల నాటికి పేదలకు 20లక్షల ఇళ్లు కట్టిస్తాం. లబ్ధిదారులకు 4 విడతల్లో రూ.5లక్షలు ఇస్తున్నాం. మధ్యవర్తులకు కాకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోనే వేస్తాం. న్యాయమైన భూ సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుంది" అని పొంగులేటి చెప్పారు.

## నాన్ ట్యాక్స్ రెవెన్యూపై అధికారులు దృష్టిపెట్టాలి: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్ జూన్ 22, తెలంగాణ పత్రిక :**
నాన్ ట్యాక్స్ రెవెన్యూ రాబడులను పెంచడంపై అధికారులు దృష్టి సారించాలని ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ అండ్ క్యాపిటల్ సబ్ కమిటీ ఛైర్మన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ఆదివారం సచివాలయంలో జరిగిన అసెట్స్ సబ్ కమిటీ మంత్రివర్గ ఉప సంఘం భేటీలో మంత్రులు, కమిటీ సభ్యులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి భట్టి విక్రమార్క సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. గత ప్రభుత్వ పథకాలను ఒక్కటి కూడా ఆపకుండా కొత్తగా రూ.33,600 కోట్ల సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు.
"అధికారంలోకి వచ్చిన 2023-24 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వానికి ఓఆర్ఆర్, ఎక్సైజ్ ఆదాయాలు రాకుండా పోయాయి. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ కానుక, మహాలక్ష్మి, ఉచిత కరెంట్, ఇందిరమ్మ ఇళ్లు సహా పలు కొత్త పథకాలను ప్రజలకు అందిస్తున్నాం. బడ్జెట్ నిధులు కొన్ని శాఖలు అధికంగా.. మరికొన్ని శాఖలకు తక్కువగా అందుతున్నాయి. బడ్జెట్‌లో అన్ని శాఖలకు సమానంగా పంచాలి. శాఖల మధ్య ఖర్చు అంతరాలను తగ్గించి.. అన్నింటినీ

మిగతా 2వ పేజిలో..

# ఫోన్ ట్యాపింగ్‌కు కేసీఆర్‌దే బాధ్యత

**మొదటిపేజీ తరువాయి..** మహేశ్ కుమార్ గౌడ్, ఫోన్ ట్యాపింగ్ అంశంపై ఘాటుగా స్పందించారు. “గత ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, పలువురు పారిశ్రామికవేత్తల ఫోన్లను విచక్షణారహితంగా ట్యాప్ చేసిన పాపం బీఆర్ఎస్‌దే. కేవలం ప్రతిపక్షాలనే కాకుండా, సొంత పార్టీ నేతలను కూడా వారు వదల్లేదు. ఈ అక్రమ దందా అంతా కేసీఆర్, కేటీఆర్ ఆదేశాలు, వారి ప్రమేయంతోనే జరిగిందని మేము బలంగా విశ్వసిస్తున్నాం” అని ఆయన అన్నారు.
ఫోన్ ట్యాపింగ్ బాధితుల పేర్లను సిట్ తక్షణమే బయటపెట్టాలని మహేశ్ గౌడ్ డిమాండ్ చేశారు. “ఈ వ్యవహారంలో దోషులు ఎవరైనా సరే, ఎంతటి వారైనా సరే ఉపేక్షించే ప్రసక్తే లేదు. చట్టం తన పని తాను చేసుకుపోతుంది” అని గౌడ్ స్పష్టం చేశారు.

## ఉచిత ఇసుకతో దోచుకుంటున్న దళారులు

**అధిక చార్జీలతో లబ్ధిదారులపై పెనుబారం**

**సంబంధిత అధికారులు స్పందించని యెడల ఆందోళన చేపడుతాం**

**ముస్తాబాద్ బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బాధ నరేష్**



**ముస్తాబాద్ ప్రతినిధి జూన్ 22(తెలంగాణ పత్రిక)**
అధిక చార్జీలతో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులపై పెనుబారం పడుతుందని జిల్లా కలెక్టర్ స్పందించి న్యాయం చేయాలని ముస్తాబాద్ మండల బిజెపి ప్రధాన కార్యదర్శి బాధ నరేష్ డిమాండ్ చేశారు.బాధ నరేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిందని అధికారులు లబ్ధిదారులకు మంజూరు పత్రాలు కూడా పంపిణీ చేయడం జరిగిందని,ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే నిరుపేదలకు ఇసుక భారం కాకూడదని ఉచిత ఇసుకకు పర్మిషన్ ఇచ్చిందని అన్నారు.కానీ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఇసుక రవాణా చేసే ట్రాక్టర్ యజమానులు ఇసుక రవాణా చేసేందుకు ఒక ట్రిప్పుకు 4500 నుంచి 5000 రూపాయల వరకు చార్జీలు వసూలు చేస్తున్నారని తెలిపారు. ఇసుక పోసేవారు మీ ఇష్టం ఉంటే తీసుకోవచ్చు లేకపోతే లేదని అంటున్నారని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఇసుక ఉచితమైన ఇసుక రవాణా చార్జీలు భారంగా మారడం వల్ల లబ్ధిదారులు ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. సంబంధిత అధికారులు స్పందించి ఇసుక రవాణా చార్జింగ్ తగ్గించాలని లేనిపక్షంలో లబ్ధిదారులతో ఆందోళన కార్యక్రమం చేపడతామని బిజెపి ముస్తాబాద్ మండల ప్రధాన కార్యదర్శి బాద నరేష్ డిమాండ్ చేశారు.

## పార్టీ గెలుపు కోసం కష్ట పడ్డ వారికే పదవులివ్వాలి

**పిసిసి అధ్యక్షుడికి వినతి**



**కామారెడ్డి, జూన్ 22,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**
కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ఎల్లప్పుడు కృషి చేస్తున్న పార్టీ నాయకులకు పదవులు ఇవ్వాలని కొత్తగా వచ్చి లాబీయింగ్ చేసి పదవులు తెచ్చుకునే వాళ్ళు అధికారంలో ఉన్నంతసేపే పార్టీ లో ఉంటారు పార్టీ కోసం పని చేసే నాయకులకు ఇటువంటి సమయంలో న్యాయం జరగడం లేదని కాంగ్రెస్ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తూ పిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడు కు వినతిపత్రం అందజేశారు
కామారెడ్డి పట్టణంలోని షబ్బీర్ అలీ గారి నివాసంలో పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ నియోజకవర్గ ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించారు
పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి వినతి పత్రం అందించిన
జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు ఐరేనీ సందీప్ కుమార్
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18 నెలలు దాటిందని అయినా కాంగ్రెస్ కార్యకర్తలలో ఆవేదన ఉన్నదని, పార్టీ కోసం కష్టపడ్డ వారికి పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు
అదే విధంగా ఇందిరమ్మ ఇండ్ల లో కూడా నిరుపేద కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి.
మొదటి నుండి పార్టీ జెండా మోసిన వారికి మాత్రమే పార్టీ పదవులు వస్తాయని, అర్హత ఉన్నవాళ్లము పార్టీ పదవుల కొరకు అప్లికేషన్ పెట్టుకున్నాము కావున మొదటి ప్రాధాన్యత పార్టీ కష్టకాలంలో ఉన్నవారికి ఇచ్చి పార్టీని సంస్థగతంగా బలోపేతం చేసేవారికి అవకాశాలు కల్పించాలని కోరారు
ఆనాడు అధికార టీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి నాయకుడిగా ఉన్న నాపై వ్యక్తిగత దాడులకు దిగినా, కేసులు పెట్టిన, అక్రమ అరెస్టులు చేసిన తలొగ్గలేదన్నారు.
ఇప్పటికైనా ప్రతి ఒక్కరినీ కలుపుకొని పోయే వ్యక్తిత్వం కలిగి ఉండీ పార్టీకి అధిష్టానం ఆదేశాలకు కట్టుబడి ఉండి పార్టీనీ ముందుకు తీసుకెళ్లే వారికి మాత్రమే పదవులు ఇవ్వాలి స్థానిక ఎన్నికల్లో అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

## పిసిసి అధ్యక్షుడికి ఘనంగా స్వాగతం పలికిన షబ్బీర్



**కామారెడ్డి ,జూన్ 22,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**
పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నిజాంబాద్ లో జరిగే కార్యక్రమాలకు వెళుతూ మార్గమధ్యంలో ఆదివారం కామారెడ్డికి చేరుకున్న ఆయనకు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు కామారెడ్డి జిల్లా కార్యాలయం
కామారెడ్డి పట్టణంలోని షబ్బీర్ అలీ గారి నివాసంలో పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ నియోజకవర్గ ముఖ్య నాయకులతో అల్పాహార విందులో పాల్గొని స్థానిక ఎన్నికల కోసం పార్టీ బలోపేతం గురించి దిశా నిర్దేశం చేశారు కాంగ్రెస్ నాయకులు పుష్పగుచ్చము ఇచ్చి శాలువాతో పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి సన్మానం చేశారు.

## పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలి

**మొదటిపేజీ తరువాయి..** అధికారులకు తాళాలు అప్పగిస్తున్న దుస్థితి వచ్చింది అని హరీశ్‌రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోయినప్పటికీ, పంచాయతీ అధికారులు అప్పులు తెచ్చి మరీ నిర్వహణ కొనసాగించే ప్రయత్నం చేసారు. ఒకవైపు రోజురోజుకీ అప్పులు పెరగటం, మరోవైపు ప్రభుత్వం నుంచి నిధులు రాకపోవడం వల్ల పంచాయతీ కార్యదర్శులపై ఆర్థిక భారం మరింత పెరిగింది. దీంతో వారు మానసిక ఆందోళనకు గురవుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తే నిధులు విడుదల మరింత కష్టతరం అవుతుందని బాధపడుతున్నారు. ఇదే విధంగా మాజీ సర్పంచులు సైతం చేసిన పనులకు బిల్లులు రాక తీవ్ర ఆందోళన చెందుతున్నారు అని హరీశ్‌రావు తెలిపారు.

## నాన్ ట్యాక్స్ రెవెన్యూపై అధికారులు దృష్టిపెట్టాలి: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**మొదటిపేజీ తరువాయి..** ఒకే స్థాయిలోకి తీసుకురావాలి. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో పెండింగ్‌లో ఉన్న ముఖ్యమైన ప్రాజెక్టుల ప్రాముఖ్యతను అనుసరించి వెంటనే పూర్తి చేయాలి. రాష్ట్ర అవసరాలు, ప్రాముఖ్యతల మేరకు బడ్జెట్ నిధులు ఖర్చు చేయాలి. రెవెన్యూ తీసుకువచ్చే శాఖలు, విభాగాలపై దృష్టి సారించాలి. పబ్లిక్ ఇంట్రెస్ట్, అభివృద్ధి, ప్రజా సంక్షేమం, ప్రజాప్రభుత్వం ఆలోచనల మేరకు అందరూ పనిచేయాలి. అన్ని శాఖలు సమానంగా అభివృద్ధి చెందితేనే రాష్ట్రం సంపూర్ణ స్థాయిలో ముందుకు వెళ్తుంది. రాబోయే పది రోజుల్లో రేషనలైజేషన్ పూర్తి చేసి సమగ్రమైన ప్రణాళికలు రూపొందించాలి”అని అధికారులకు భట్టి విక్రమార్క దిశానిర్దేశం చేశారు.

## డాక్టర్ ఆర్ ఎల్ ఆర్ పాఠశాలలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు



**జహీరాబాద్ ప్రతినిధి జూన్ 22 (తెలంగాణ పత్రిక)**
జహీరాబాద్ పట్టణంలో స్థానిక డాక్టర్ ఆర్ ఎల్ ఆర్ పాఠశాలలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు శనివారం నిర్వహించారు యోగా ద్వారా మానసిక ఒత్తిడి నుండి ఉపశమనం కలుగుతుంది పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుంది ఆనందమైన జీవితం కోసం ప్రతి ఒక్కరూ యోగాను తనదైన జీవితంలో అలవాటు చేసుకోవాలి కొన్ని వేల సంవత్సరాల నుండి యోగా భారత దేశ సంస్కృతిలో భాగంగా ఉండడం గొప్ప విశేషం ప్రపంచ దేశాలు యోగ ప్రాముఖ్యతను తెలుసుకొని ప్రత్యేక గుర్తింపును ఇచ్చాయి ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ డాక్టర్ లక్ష్మారెడ్డి ప్రిన్సిపల్ కవిత శ్రీదేవి తోటి ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## నిజాంసాగర్ లో 9 మంది రాయుళ్ల అరెస్ట్



**కామారెడ్డి ,జూన్ 22,(**

**తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**
కామారెడ్డి జిల్లా నిజాం సాగర్ ప్రాజెక్ట్ పరిసర ప్రాంతాలైన 12 గేట్ల వద్ద ఆదివారం అడవిలో పేకాట ఆడుతున్న 9 మందిని పట్టుకున్నట్లు ఎస్సై శివకుమార్ తెలిపారు. నిజామాబాద్ జిల్లాలోని కోటగిరి మండలానికి చెందిన 9 మంది వ్యక్తులు పేకాట ఆడుతూ పట్టుబడినట్లు నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ తెలిపారు. వారి వద్ద నుండి రూ.40,990/- రూపాయలు, 7 సెల్ ఫోన్ లు ఒక చేవ్రొలెట్ తవేరా వాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు తమ సిబ్బందితో వెళ్లి దాడి చేయగా 9 మంది పేకాట ఆడుతూ పట్టు పట్టుబడినట్లు ఎస్సై శివకుమార్ తెలిపారు

## శ్రీశ్రీశ్రీ కనకాల కట్ట మైసమ్మ అమ్మవారి బోనాల జాతర కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో ప్రారంభం



**తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 22: –**
తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో కుమ్మరి బోనాల జాతర శ్రీశ్రీశ్రీ కనకాల కట్ట మైసమ్మ అమ్మవారి బోనాల జాతర తేదీ 26.6.2025 గురువారం హైదరాబాద్ కనకాల కట్ట మైసమ్మ గుడి లోయర్ ట్యాంక్ బండ హైదరాబాద్ వద్ద జరుగు బోనాల జాతరకు ఆహ్వాన పత్రికలు ఆవిష్కరణ ఖమ్మం జిల్లా శ్రీ మొల్లమాంబ కుమ్మర సంఘం జిల్లా అధ్యక్షులు మొగిలిచర్ల సైదులు , జిల్లా సెక్రెటరీ దరిపల్లి చంద్రశేఖర్ , అధ్యక్షులు చిలువేరు జనార్ధన , సలహాదారులు డేర్ కాలేజీ విద్యాసంస్థల చైర్మన్ దరిపల్లి కిరణ్ ,జిల్లా యూత్ విభాగ అధ్యక్షులు దరిపెల్లి వీరబాబు, రూరల్ మండల అధ్యక్షుడు సోమనపల్లి శ్రీనివాసరావు, ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో గౌరవ పెద్దలు మొగిలిచర్ల భద్రయ్య, మరియు శాలివాహన ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు తెగుళ్ల వెంకటరమణ,ట్రస్ట్ రాష్ట్ర కార్యదర్శి కానుగుల రాధాకృష్ణ ట్రస్ట్ సెక్రెటరీ మొగిలిచర్ల వెంకటేశ్వర్లు , మరియు సభ్యులు కొలిచలం చిరంజీవి, కొత్తపల్లి సర్వయ్య, నాంపల్లి పాపారావు, రమేష్ , మరియు ఇతర సభ్యులు బంధువుల, మిత్రులు పాల్గొన్నారు.

## వివిధ పార్టీలకు రాజీనామా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో 30 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరిక





**నర్సంపేట జూన్ 22 తెలంగాణ పత్రిక**
నర్సంపేట పట్టణంలోని1వ వార్డుకు చెందిన కందికట్ల వీరేష్ ,ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ వివిధ పార్టీల నుండి సుమారుగా30 కుటుంబాలు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఎమ్మెల్యే వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు చేరిన వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రభుత్వ సంక్షేమ ఫలాలు పట్టణ ప్రజలకు గ్రామ ప్రజలకు ఎమ్మెల్యే అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు పేద ప్రజలకు అందిస్తూ చేదోడువాదోడిగా ఉంటుండగా గత ప్రభుత్వం 10 సంవత్సరాలు ఉండి కనీసం పట్టణంలో గ్రామాలలో గాని ఎలాంటి అభివృద్ధి చేయలేని ఎడల కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాల కాలంలో పట్టణ అభివృద్ధి గ్రామాల అభివృద్ధి జరుగుతుంది అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రజలకు అందుతున్నాయని ఇందిరమ్మ ఇండ్లు 2 లక్షల రుణమాఫీ అనేక సంక్షేమ ఫలాలు అందిస్తున్న క్రమంలో మేము కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్యే చేస్తున్న కృషికి ఆఖరిచితులై కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగినది ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పెండం రామానంద్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



**కామారెడ్డి ,జూన్ 22,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**
కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం లింగంపేట మండలం బిఆర్ఎస్ మండల సీనియర్ నాయకుడు మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడుగుండ బాలకిషన్, ఎల్లమ్మ తండా గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు ఆంటోనీ, లింగంపేట్ టౌన్ మున్నూరు కాపు సంగం ఉపాధ్యక్షుడుకడారి రమేష్.
లింగంపేట్ 5 వ వార్డ్ మెంబర్ బెస్త సాయిలు, 9. వ వార్డ్ మెంబర్. మంగలి రమేష్. 14. వ వార్డ్ మెంబర్ నాగయ్య.
మేంగారం గ్రామం బిఆర్ఎస్ నాయకులు రాకేష్ గౌడ్, రాజ గౌడ్, తంత్రి గంగయ్య, పుట్ట బాల పోచయ్య, కుమ్మరి విట్టల్. ఎమ్మెల్యే మదన్ మోహన్ గారి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎల్లారెడ్డి నియోజకవర్గంలో గత పాలకులు 20 సంవత్సరాలుగా చెయ్యని అభివృద్ధి ఎమ్మెల్యే 18 నెలలో చేసి చూపించడం జరిగింది. రాష్ట్రం లో ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తంగా ఉన్నప్పటికీ మరో మూడు కోట్ల 50 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయించి ప్రత్యేక శ్రద్ధతో ఎమ్మెల్యే ఎల్లారెడ్డి బస్టాండ్ నిర్మాణం పూర్తయ్యే వరకు నిరంతరం కృషి చేయడం జరిగిందన్నారు. నిధులు తీసుకురావడమే కాకుండా పనులు ఏ విధంగా జరుగుతున్నాయో పర్యవేక్షించడం ఎక్కడైనా చిన్న చిన్న లోపాలు తలెత్తితే సరిదిద్దడం వల్లనే సకాలంలో ఎల్లారెడ్డి బస్టాండ్ నిర్మాణం%ఎ% జరిగిందని వారు అన్నారు. పేదోడి హెర్ పోర్ట్ మాదిరిగా ఎల్లారెడ్డి బస్టాండ్ నిర్మాణం చేయడం అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఈ బస్టాండ్ కు సంధానం చేయడం బస్సుల రాకపోకలు టీవీ స్క్రీన్ పై కనిపించే విధంగా ఏర్పాట్లు చేయడం గొప్ప విశేషమని వారు అన్నారు. కండ్ల ముందు ఇంత అభివృద్ధి జరుగుతున్న తరుణంలో గ్రామస్థాయిలో అభివృద్ధి ఎమ్మెల్యే కష్టపడుతున్న తీరును చర్చించుకుంటున్న సందర్భాల్లో టిఆర్ఎస్ బిజెపి పార్టీలో ఉండడం దండగన్న నిర్ణయంతో కాంగ్రెస్ పార్టీలోకి రావడం అదృష్టంగా భావిస్తూ ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరుతున్నామని ప్రకటించారు. నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇల్లు మంజురు చేయడం జరిగింది. ప్రతి నిరుపేద ముందుకు వచ్చి ఇల్లు నిర్మాణం చేసుకుంటానంటే తక్షణమే ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇవ్వడం మాకు సంతోషం కలిగించిందని వారు అన్నారు. గ్రామాలు నిర్మించినసిసి రోడ్లతో కళకళలాడుతున్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు.గతంలో ఎన్నడు లేని విధంగా 50 కోట్ల నిధులతో గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం జరిగింది. వేసవికాలం రాకముందే ముందు చూపుతో ఎమ్మెల్యే మద న్ మోహన్ రావు ప్రతి ఒక్క గ్రామంలో బోర్లు వేసి త్రాగు నీటి సమస్య ను తీర్చారు. ముఖ్యంగా లింగంపేట మండలంలో భూ భారతి చట్టం పైలెట్ ప్రాజెక్ట్ తీసుకుని వచ్చి రైతుల భూ సమస్యలు తీరుస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పనులు కుడా మదన్ మోహన్ కృషితో ముందుకు సాగుతున్నాయి ఎమ్మెల్యే మదన్ మోహన్ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్, పార్టీలకు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింద ని వా రు అన్నారు.

# పలుమార్లు విన్నవించిన పట్టించుకునే వారెకరువు.





**గుండాల, తెలంగాణ పత్రిక:**
ప్రమాదాలకు నిలయంగా గుండాల మండలం కేంద్ర బిందువుగా మారింది. మండలంలోని ఆయా గ్రామాలలో పాదాచారులు తమ అవసరాలు నిమిత్తం అత్యవసర పరిస్థితిలో ప్రయాణించే సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశం కోకొల్లలు గా కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నాయి. అందుకు నిలువెత్తు నిదర్శనం మాసాన్ పల్లి -సీతారాంపురం , మోత్కూర్- తుర్కలశాపురం రోడ్డు అస్తవ్యస్తంగా మారాయి. రాత్రి సమయంలో ఏ ఆపద వచ్చిన సుదూర ప్రాంతం నుండి ఆసుపత్రికి వెళ్లాలంటే ఆటోలు, వాహ నదారులకు తప్పని తిప్పలే. ఈ సమస్యపై పలు మార్లు గ్రామ ప్రజలు ఉన్నతాధికారులకు విన్న వించిన పట్టించుకునే నాధుడే కరువయ్యాడని ప్రజా ప్రతి నిధుకులకు,అధికారులకు ప్రజా సమస్యలు పట్టవా అంటూ ఇకనైనా సమస్య పరిష్కారానికి కృషి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్



**వేములవాడ, జూన్,22, తెలంగాణ పత్రిక.**
శాతవాహన యూనివర్సిటీ పరిధిలోని ఫార్మసిటికల్ సైన్సెస్ కళాశాలలో అకాడమిక్ భవనం, కాంపౌండ్ వాల్ నిర్మాణానికి భూమి కార్రృమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ,రవాణా బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , ఎమ్మెల్యేలతో కలసి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వట్టెంల గ్రామానికి ఎంపీ నిధులు కేటాయించండి గ్రామ బిజెపి నాయకులు



**వేములవాడ రూరల్, జూన్,22, తెలంగాణ పత్రిక.**
వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామా నికి నిధులు కేటాయించాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ని ఆ గ్రామ బిజెపి నాయకులు కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా మాట్లాడుతూ వేములవాడ రూరల్ మండలంలో మేజర్ గ్రామ పంచాయతీ అయినటువంటి వట్టెంల గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోవడానికి కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ చూపు మా గ్రామం పై ఉండాలని, మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో వేములవాడ రూరల్ గ్రామాల్లో అత్యధికంగా సుమారు 800 ఓట్లు ఈ గ్రామం నుండే సంజయ్ కి వచ్చాయని, రానున్న రోజుల్లో అభివృద్ధి పథంలో ముందుకు నడిపించడానికి ఈ యొక్క ఎంపీ నిధులు ద్వారా ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నం చేయాలని సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నందగిరి రాహుల్ గౌడ్, మంద రాజేందర్, బూత్ అధ్యక్షులు ముష్కం సంజీవ్, సింగరవేణి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల మీద అవగాహన సదస్సు

**మాదక ద్రవ్యాల నివారణ లో ప్రతీ ఒక్కరు సహకరించాలి**

**- వేములవాడ రూరల్ ఎస్ ఐ అంజయ్య.**



**వేములవాడ రూరల్,జూన్,22, తెలంగాణ పత్రిక.**
మాదక ద్రవ్యాలా దుర్వినియోగం అక్రమ రవాణా- అవగాహన వారోత్సవాలలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ శ్రీ మహేష్ బి గితే ఆదేశాల మేరకు వేములవాడ రూరల్ మండలం లోని హన్మాజిపేట గ్రామం లో ఎస్ ఐ అంజయ్య ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ ఐ అంజయ్య మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నిర్మూలన గురించి ప్రతీ ఒక్కరు సహకరించాలి అని, గంజాయి వంటి మాదక దృవ్యాల ను సాగుచేసినట్లు గాని, రవాణా చేసినట్టు గాని, సేవిస్తున్నట్టు గాని, విక్రయిస్తున్నట్టు తెలిసిన చట్ట పరమైన చర్యలు తప్పవు అని యువత మత్తు కి బానిస లు మరి తమ బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు అని గంజాయి కి సంబందించిన సమాచారం ని పోలీస్ కి అందిస్తే వారి సమాచారం గొప్యం గా ఉంచుతాం అని మాదక ద్రవ్యాల నివారణలో ప్రతీ ఒక్కరు పోలీస్ వారికి సహకరించాలి అని కోరారు.

# మైనర్ అమ్మాయి పై లైంగిక వేధింపులకు పాల్పడిన ఎనిమిది మంది అరెస్ట్, రిమాండ్.

**ఇచ్చోడ పోలీస్ మరియు షీ టీం బృందం స్పెషల్ ఆపరేషన్.**

**మహిళలకు అండగా ఆదిలాబాద్ షీ టీమ్ బృందం**

**ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్**

**తెలంగాణ పత్రిక-బోథ్ ఆలాబాద్ ఆర్సీ- జూన్ 22:-**

**ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ వివరాల ప్రకారం:-**

బాధితురాలని శారీరకంగా, మానసికంగా వేధించిన యువకులను గుడియత్నూర్ పోలీస్ స్టేషన్ నందు నిందితులపై పోక్సో కేసు నమోదు చేసినట్టు ఇచ్చోడ సిఐ బండారి రాజు తెలిపారు.అలాగే నిందితులలో ఇద్దరు మైనర్లు, ఆరుగురు మేజర్లు ఉన్నారు.నిందితుల వద్ద నుండి ఏడు మొబైల్ ఫోన్ లు స్వాధీనం. చేసుకున్నట్టు తెలిపారు.





**ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ వివరాల ప్రకారం:-**

మైనర్ అమ్మాయితో చిన్ననాటి నుండి స్నేహం పేరుతో దగ్గరై అమ్మాయితో సోషల్ మీడియా నందు సెల్ ఫోన్ సహాయంతో మైనర్ యువకుడు చాటింగ్ చేయడం జరిగింది, ఆ మైనర్ అమ్మాయితో చేసిన చాటింగ్ ను తల్లిదండ్రులకు ప్రజలకు తెలియజేస్తానని బెదిరించి, అమ్మాయితో నగ్నంగా వీడియో కాల్ చేయాలని బెదిరించి, దానిని రికార్డు చేసి, మైనర్ అమ్మాయి వీడియోను తన స్నేహితులకు ఒకరి తర్వాత ఒకరికి పంపించి రాక్షసానందం పొంది, అమ్మాయిని లైంగికంగా మరియు మానసికంగా వేధించిన ఎనిమిది మందిపై గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్ నందు పోక్సో కేసు నమోదు అయిందని ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్ తెలిపారు. వివరాలలో మైనర్ బాధితురాలి తండ్రి ఫిర్యాదు మేరకు గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు అయింది, మైనర్ బాధితురాలిని స్నేహం పేరుతో సోషల్ మీడియా నందు చాటింగ్ చేసిన మైనర్ యువకుడు, ఈ చాటింగ్ ఆధారంగా మైనర్ అమ్మాయిని వేధించడం బ్లాక్మెయిలింగ్ కి పాల్పడుతూ, తనతో నగ్నంగా వీడియో కాల్ మాట్లాడాలని లేనియెడల చాటింగ్ తల్లిదండ్రులకు ప్రజలకు సోషల్ మీడియా నందు ఉంచుతానని బెదిరించగా, బాధితురాలు నగ్నంగా వీడియో కాల్ చేసిన సందర్భాన్ని రికార్డు చేసుకుని తన స్నేహితులైన మిగిలిన నిందితులతో పంచుకొని రాక్షసానందాన్ని పొందడం జరిగింది. ఈ సందర్భంగా నిందితులు మహిళను వేధించడం, మహిళతో అసభ్యంగా ప్రవర్తించడం, మహిళను లైంగికంగా వేధించడం లాంటివి చేయడంతో షీ టీం బృంద సహాయంతో, గుడిహత్నూర్, ఇచ్చోడ పోలీసులు సీఐ బండారి రాజు ఆధ్వర్యంలో పైన పేర్కొన్నటువంటి ఎనిమిది మందిని అందులో ఇద్దరు మైనర్లను గౌరవ న్యాయమూర్తి ముందు ఉంచగా రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. మహిళలకు అండగా ఆదిలాబాద్ షీ టీం బృందం ఎల్లవేళలా సహకరిస్తుందని, మహిళలు ఎలాంటి అత్యవసర సమయంలోనైనా 8712659953 నెంబర్ కి సంప్రదించాలని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలు చేసే పనులపై ఓ కంటితో కనిపెడుతూ ఉండాలని, వారి ప్రతి ఒక్క అంశాన్ని పరిగణిస్తూ ఉండాలని తెలిపారు.

# ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమీక్షలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 22 ( తెలంగాణ పత్రిక )**
ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు ఆదివారం కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లోని ఆడిటోరియం హల్ లో నిర్వహించిన సమీక్ష సమావేశం లో పెద్దపల్లి జిల్లా నుంచి మంత్రి శ్రీధర్ బాబు, కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సమీక్షలో వర్షా భావ పరిస్థితులు, క్రాప్ బుకింగ్, సాగు వివరాలు, విత్తనాలు, ఎరువుల లభ్యత, రైతు భరోసా, ఆయిల్ పామ్ సాగు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, గ్రౌండింగ్ జరిగిన ఇండ్లు, ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, బడి బాట, మధ్యాహ్న భోజనం, తదితర అంశాల గురించి సుదీర్ఘంగా చర్చించారు. మన పెద్దపల్లి జిల్లా నుంచి విద్యా శాఖ అధికారి డి మాధవి, వ్యవసాయ శాఖ అధికారి ఆది రెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐటి పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ,రాబోయే 3.5 సంవత్సరాల వ్యవధిలో సాచురేషన్ పద్ధతిలో నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తామని అన్నారు. ఎమ్మెల్యేల దృష్టిలో ఉన్న నిరుపేదల జాబితాను కలెక్టర్ లకు అందిస్తే ఇందిరమ్మ కమిటీ లో ద్వారా స్క్రూటినీ చేయించి, అర్హులైన నిరు పేదలైతే పార్టీలకతీతంగా తప్పనిసరిగా మంజూరు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు.పెద్దపల్లి జిల్లాలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణ పనులకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించి కార్యాచరణ చేపట్టిందని, అవసరమైన డిజైన్ డిపిఆర్ రూపకల్పన పనులు జరుగుతున్నాయన్నారు రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగు దిశగా దృష్టి సారించేలా చర్యలు తీసుకోవాలన్నారు.వరికంటే రెండింతల ఆదాయం వచ్చే పంటలను రైతులకు సూచించాలని, రైతులను ఒప్పిస్తూ కూరగాయల పంట విస్తరణ చేయాలని. కల్తీ విత్తనాలు అమ్మే వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి హెచ్చరించారు.విద్యా, వైద్యం, వ్యవసాయం ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలను కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్రోల్మెంట్ పెంచేందుకు కృషి చేస్తున్న ఉపాధ్యాయులకు, విద్యాశాఖ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులకు అవసరమైన బోధన శిక్షణ కూడా అందించడం జరుగుతుందన్నారు.బడి బాట కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నాలని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు సంఖ్య పెంచాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు, మౌలిక సదుపాయాల కల్పన పట్ల స్థానిక ఎమ్మెల్యేలు ఇతర ప్రజా ప్రతినిధులతో కలెక్టర్ల ఆధ్వర్యంలో జిల్లాలో రివ్యూ నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. కరీంనగర్ లో ఉన్న జ్యోతి బా పూలే గురుకుల పాఠశాలను కలెక్టర్ సందర్శించి అక్కడ పరిస్థితుల పై నివేదిక అందించాలని మంత్రి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, అర్హులైన పేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు పకడ్బందీ చర్యలు జిల్లాలో





చేపట్టామని అన్నారు.జిల్లాలో ఉన్న 500 పాఠశాలల్లో మౌలిక వస్తువుల కల్పన పనులు పూర్తి చేశామని, రాబోయే విద్యా సంవత్సరంలో నాణ్యతతో కూడిన విద్య ప్రతి విద్యార్థికి అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఉపాధ్యాయుల బోధన పద్ధతుల పై సైతం ప్రత్యేక కార్యాచరణ చేపట్టామన్నారు.పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ, రైతులకు వ్యవసాయ సాగు పై గ్రామాలలో సదస్సులు పెట్టి అవసరమైన సలహాలు, సూచనలు ఆదర్శ రైతులు, శాస్త్రవేత్తల ద్వారా అవగాహన కల్పించామని అన్నారు. పంట మార్పిడి విధానం పట్ల విస్తృత ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. గత 5 సంవత్సరాల కాలంలో చాలా మంచి వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పత్తి పంట తగ్గిపోతుందని, వరి సాగు విపరీతంగా పెరుగుతుందని గ్రామాలలో శాస్త్రవేత్తలను పంపి రైతులను చైతన్యవంతం చేయాలని, వివిధ రకాల పంటల సాగు, భూ సారం పెంచడం, తప్పుడు పద్ధతుల వల్ల కలిగే నష్టాల పట్ల రెగ్యులర్ గా అవగాహన కల్పించాలన్నారు. రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ తమ ప్రాంతంలో చేపట్టిన ఎత్తిపోతల పథకం పూర్తి చేయడం వల్ల అంతర్గం పాలకుర్తి మండలాలు తొలిసారి సాగునీరు వచ్చిందని అన్నారు. గతం కంటే రైతులకు రెండింతల పంట పండిస్తున్నారని, పూర్తి స్థాయిలో గానే మద్దతు ధరతో కొనుగోలు చేశామని, రైతులకు రెండు లక్షల రూపాయల పంట రుణమాఫీ జరిగిందన్నారు.విద్యారంగంలో మంచి అభివృద్ధి పెద్దపల్లి జిల్లాలో జరుగుతుందని, పాఠశాలలో మౌలిక వస్తువుల కల్పన , నూతన ఉపాధ్యాయుల నియామకం జరిగిందని అన్నారు. సింగరేణి ప్రాంతంలో పేదలకు ఇండ్ల పట్టాల పంపిణీ పై ప్రత్యేక సమావేశం నిర్వహించాలన్నారు. సింగరేణి, ఎన్టిపిసి, ఆర్.ఎఫ్.సి.ఎల్ , కేశోరాం సిమెంట్ వంటి





సంస్థల డి.ఎం.ఎఫ్.టి నిధులు జిల్లాకు రావడం లేదన్నారు.సింగరేణి, ఎన్టిపిసి యాజమాన్యాల ద్వారా రామగుండం మంథని ప్రాంతాలలోని ప్రభుత్వ పాఠశాలలో అదనపు మౌలిక వస్తువుల కల్పన, అదనపు ఉపాధ్యాయుల ఏర్పాటు చేయాలన్నారు. ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో 10 వేల ఎకరాలలో హారికల్చర్ పంటలు ఉన్నాయని, వీటిలో 5400 ఎకరాలలో మామిడి తోటలు సాగు అవుతున్నాయని తెలిపారు. గత 3 సంవత్సరాల 3073 ఎకరాలలో ఆయిల్ పంప్ పంటలు విస్తరించామని అన్నారు. అంతకుముందు 15 ఎకరాలలో నాటిన ఆయిల్ పామ్ పంట దిగుబడి ఈ సంవత్సరం నుంచి వస్తుందని.ఆయిల్ పామ్ పంట ప్రస్తుత సంవత్సరం మరో వెయ్యి ఎకరాలలో విస్తరించేందుకు రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకున్నామని అన్నారు. గతంలో పెట్టిన ఆయిల్ పంప్ పంటల నిర్వహణ సబ్సిడీ నిధులు అందించామని అన్నారు. రైతు వేదికల లో సమావేశాలు క్షేత్ర స్థాయి పర్యటనల వల్ల ఆయిల్ పామ్ విస్తరిస్తున్నామని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో పండ్ల తోటల పెంపకం, కూరగాయల సాగు ప్రోత్సహిస్తున్నామన్నారు.వ్యవసాయ శాఖ అధికారి ఆది రెడ్డి మాట్లాడుతూ,54 క్లస్టర్ పరిధిలో 2 లక్షల 70 వేల ఎకరాల వ్యవసాయ భూమి ఉందని, 2 లక్షల 11 వేల ఎకరాల వరకు వరి పంట సాగు అవుతుందని, 55 వేల ఎకరాల పత్తి ,మొక్కకంది ఇతర హార్టికల్చర్ పంటలు మిగిలిన భూములలో సాగు అవుతాయన్నారు .ఎస్సారెస్పీ ప్రాజెక్టు క్రింద లక్షా 80 వేల ఎకరాల ఆయకట్టు ఉందని అన్నారు. జూన్ నెలలో ఆరుతడి పంటల సాగు మాత్రమే జరుగుతుందని అన్నారు. రైతులకు అవసరమైన ఎరువులు విత్తనాలు అందుబాటులో పెట్టుకున్నామని అన్నారు. 50 శాతం పత్తి కొనుగోలు పూర్తి చేశామన్నారు.జిల్లాలో ప్రస్తుతం 55 వేల ఎకరాల వరి పంట సాగు ప్రారంభించారని, జూలై నెలలో అధికంగా సాగు ప్రారంభం అవుతుందని అన్నారు. 3 కోట్ల రూపాయలతో 6600 క్వింటాళ్ల గ్రీన్ మేన్యూర్ సబ్సిడీపై పంపిణీ చేసేందుకు సిద్ధం చేశామని అన్నారు. జిల్లాలో 29 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం ఉందని, మరో 3 వేల మెట్రిక్ టన్నులు అదనంగా బఫర్ స్టాక్ పెట్టుకుంటున్ధామని, జి.పి.ఎస్ ట్రాకర్ ద్వారా ఎప్పటికప్పుడు ఎరువుల స్టాక్ పర్యవేక్షిస్తున్నామని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి డి. మాధవి, ప్రజా ప్రతినిధులు,, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**-అందజేసి గొప్ప మనసును చాటుకున్న బాల్య మిత్రులు**



**యాచారం జూన్ 22 (తెలంగాణ పత్రిక):-** స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి బాల్యమిత్రులు తమ గొప్ప మనసును చాటుకున్నారు.యాచారం మండలం అయ్యవారిగూడ గ్రామానికి చెందిన కొప్పు అశోక్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు.మృతి చెందిన విషయం తెలుసుకున్న బాల్యమిత్రులు 2001-2002 పదవ తరగతి బ్యాచ్ తన స్నేహితుడు కుటుంబానికి తమ వంతు ఏమైనా సహాయం చేయాలి అని పూనుకున్నారు.స్నేహమంటే బ్రతికుండగా చట పటలేసుకొని తినడం కాదు స్నేహితులు మరణించిన తర్వాత కూడా తన కుటుంబానికి అండగా ఉండాలని నిర్ణయించుకున్న బాల్యమిత్రులు తమ తో పాటు చదువుకున్న మిత్రులందరికీ కలుపుకొని తోటి స్నేహితుడైన అశోక్ కుటుంబ సభ్యులకు అక్షరాల లక్ష రూపాయల ఆర్థిక సహకారాన్ని అందించారు.భవిష్యత్తులో కూడా తమ పిల్లల చదువుల విషయంలో ఎలాంటి సహకారం కావాలన్నా చేయడానికి మేము సిద్ధంగా ఉన్నారని వారికి ధైర్యాన్ని కల్పించారు.తమ బ్యాచ్ లో ఏ ఒక్కరికి ఆపద వచ్చినా సహాయం చేయడంలో ముందుటామని తెలిపారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మా కుటుంబానికి అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో కుటుంబ సభ్యులు,స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ శాంతి కొరకు ప్రత్యేక ప్రార్థనలు.

**క్రిస్టియన్ మైనారిటీ కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు యేసయ్య -**




**కోదాడ : జూన్ 22 ( తెలంగాణ పత్రిక ప్రతినిది )** స్థానిక నయానగర్ బాప్టిస్ట్ చర్చిలో ఆదివారం పాస్టర్ యేసయ్య ఆధ్వర్యంలో ప్రపంచ శాంతి కొరకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. గత కొన్ని సంవత్సరాల నుండి రష్యా ఉక్రెయిన్ రెండు సంవత్సరాల నుండి ఇజ్రాయిల్ గాజా ఇరాన్ ఇతర ప్రాంతలో జరుగుతున్న యుద్ధాలు ఆపబడాలని పశ్చిమాసియాలో శాంతి నెలకొల్ప పడాలని ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఇట్టి యుద్ధాల వల్ల అనేకమంది అమాయక ప్రజలు చనిపోతున్నారు పిల్లలు అనాధలు అవుతున్నారని అటు ఇటు యుద్ధాలు ఆపడం వల్ల ప్రపంచ ప్రజలు నెమ్మదిగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నడిగూడెం మండలం మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి జగ్గు నాయక్, హెడ్ కానిస్టేబుల్ జాన్ మోజస్, జ్యోతి స్రవంతి పోయిలా సాల్మన్ రాంబాబు తమలపాకల సైదులు స్టెపెను గురునాథ శారా మేరమ్మ కోయర్ టీమ్ పాల్గొన్నారు.

# వెంకటేశ్వర ఆలయాన్ని సందర్శించిన దేవాదాయ ధర్మాదాయశాఖ అధికారులు.

**ప్రధాన అర్చకులు నాగరాజు రమేష్**



**కొడిమ్యాల జూన్ 22. తెలంగాణ పత్రిక .** కొడిమ్యాల మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయమును జిల్లా దేవాదాయ ధర్మాదాయశాఖ అధికారులు, కొండగట్టు దేవస్తానం అర్చకులు సందర్శించి స్వామి వారిని దర్శించుకోవడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా దూప దీప నైవేద్యం ఆలయాలను గుర్తించుటకొరకు సెలెక్షన్ కమిటీ ఈ రోజు కొడిమ్యాల మండలంలో ఆలయాలను సందర్శించడం జరిగింది. అధికారులు, అర్చకులు నూతనంగా నిర్మించిన మన ఆలయానికి విచ్చేసి స్వామివారిని దర్శించుకోవడం జరిగింది. ఆలయ అర్చకులు నాగరాజు రమేష్ దేవాదాయశాఖ అధికారులను, కొండగట్టు ఆలయ అర్చకులను సాదరంగా ఆహ్వానించి పండ్లు ప్రసాదాలను అందజేయడం జరిగింది.

# సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభ కరపత్రం ఆవిష్కరణ.

**సేవాలాల్ సేన తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ డాక్టర్ మాలోతు సైదా నాయక్ -**

**సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య సంజీవ్ నాయక్ -**




**కోదాడ : జూన్ 22 ( తెలంగాణ పత్రిక ప్రతినిది )** జూన్ 26 న సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాద్ లో జరిగే సేవాలాల్ రాష్ట్ర మహాసభ కరపత్రాలను కోదాడ బాలాజీ నగర్ లో సేవాలాల్ సేన తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ డాక్టర్ మాలోతు సైదా నాయక్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సైదా నాయక్ మాట్లాడుతూ బంజారా సమాజానికి సంక్షేమ అభివృద్ధికై నిరుద్యోగుల సమస్యలపై జరుగుతున్న అన్యాయంపై ప్రశ్నించేందుకు మనమందరం ఏకతాటికి రావాలని బంజర సమాజాని మరొక యుద్ధానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన నాయకులు, బాలు నాయక్, భూక్య పంతులు నాయక్, జగ్గు నాయక్,దారావత్ కోటేష్ నాయక్ గుగులోతు రాము నాయక్, సైదులు నాయక్, ఇస్లావత్ రవి నాయక్, రాజేష్ నాయక్, లావూరి శ్రీనివాస్ నాయక్, అజ్మేరా రాము నాయక్, భూక్యా రామ్, అజ్మీరా సక్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలగిరి పిఎం శ్రీ కేంద్రీయ విద్యాలయంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ

**- యోగా ఒక ధర్మం కాదు,అది ఒక శాస్త్రం, ఇదిలో శరీరం,ఆత్మ ను ఒకటిగా చేర్చు విధానమే: యోగా**



**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూన్22 తెలంగాణ పత్రిక :** యోగాకు హద్దులు లేవు,వయస్సుతో పనిలేదు,యోగా కేవలం శారీరక శ్రమ మాత్రమే కాదు ఒకటిగా చేర్చు విధానమే యోగా అన్ని ప్రిన్సిపాల్ కె.చంద్ర శేఖర్ అన్నారు. శరీరం, మనస్సు,ఆత్మ మధ్య సామరస్యాన్ని సాధించడానికి ఒక మార్గం అనే సందేశాన్ని తెలియజేస్తూ,అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని తిరుమలగిరిలోని పిఎం శ్రీ కేంద్రీయ విద్యాలయంలోఎంతో ఉత్సాహంగా నిర్వహించారు..ఈ సంవత్సరం స్వీయ, సమాజం కోసం యోగా అనే ఇతి వృత్తానికి అనుగుణంగా,ఆరోగ్యకరమైన శరీరం, మనస్సును కాపాడుకోవడానికి యోగా ప్రొఫెషనల్ బోధకుడిని పర్యవేక్షణలో విద్యార్థులు సృజనాత్మకత, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తడసన, వృక్షాసన, భుజంగాసన,సూర్య నమస్కారం, ప్రాణాయామ వంటి వివిధ ఆసనాలను ఉత్సాహంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా కె వి స్కూల్ విద్యార్థులు జాతీయ యోగా పోటీకి ఎంపికైన 7వ తరగతికి చెందిన కుమారి మేఘవర్ణ,8వ తరగతికి చెందిన కుమారి నాగరిధిక చేసిన ప్రత్యేక సౌందర్య యోగా ఆసనాల ప్రదర్శన హైలైట్గా నిలిచాయి. పలువురిని మంత్రముగ్ధులను చేశాయి.ఈ కార్యక్రమంలో విద్యాలయ ప్రిన్సిపాల్ కె.చంద్ర శేఖర్, ప్రధానోపాధ్యాయురాలు సాయి పద్మ,సీనియర్ పిజిటి బి.శ్రీ లక్ష్మి,పిఇటి రోహిదాస్ తో పాటు100 మంది ఉపాధ్యాయులు,2500 మంది విద్యార్థులు, వారి తల్లి దండ్రులు ఈ యోగా వేడుకలు లో పాల్గొన్నారు..

# దుర్వాసన వెదజల్లుతున్న ఆరోగ్య కేంద్రం !

**సిబ్బంది ఉన్న వైద్యశాలలను పట్టించుకోని వైనం ?**

**ప్రభుత్వ దవాఖానాలంటే ఇంత నిర్లక్ష్యమా !**


**పేట ఎమ్మెల్యే ఇలా కాలలో దుర్భర పరిస్థితి ?**

**అయ్యా కలెక్టర్ గారు నన్ను కొంచెం పట్టించుకోరు.**










**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జూన్ 22 (తెలంగాణ పత్రిక)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంలోని ప్రభుత్వ దవాఖానాలకు సుస్థి చేసిందని చెప్పుకోవచ్చు ప్రజలకి అత్యవసర వైద్యం అందించే కేంద్రాలలో సిబ్బంది ఉన్నప్పటికీ వివిధ రకాల దుర్వాసనలతో ఎక్కడ చెత్త అక్కడే దర్శనమిస్తున్నాయి. వైద్యశాలలను పట్టించుకునే పరిస్థితి లేక పశువుల దొడ్డి లా దర్శనమిస్తున్నాయి సాక్షాత్తు ఎమ్మెల్యే ఇలాకలలోని ఇంతటి దుర్భర పరిస్థితి ఉందంటే ఒక్కసారి ఆలోచించుకోవచ్చు అయ్యా కలెక్టర్ సాబ్ నన్ను కొంచెం పట్టించుకోరు అంటూ దీనంగా దవాఖానాలు ఎదురుచూస్తున్నాయి అంటే సిబ్బంది నిర్లక్ష్యం అధికారుల పనితీరు అద్దం పట్టినట్లు కనిపిస్తున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం లోని అన్నపరెడ్డిపల్లి పట్టణ సమీపంలో యర్రగుంట గ్రామంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిస్థితి మరింత దయ పరిస్థితిలో కనిపిస్తుంది వైద్యం కోసం వచ్చిన బాదితులకు మరింత వ్యాధులను వ్యాప్తి చెందిన నిలయంగా మారింది ఇటువంటి ఆరోగ్య కేంద్రాన్ని ప్రభుత్వ సిబ్బంది కాకుండా ప్రైవేట్ సిబ్బంది సైతం పట్టించుకునే పరిస్థితి లేకుండా పోతుందని ప్రజానీకం మండిపడుతున్నారు

**వివిధ రకాల సిబ్బంది ఉన్న దవాఖాన మురికి కంపే?**

అన్నపరెడ్డి పల్లి మండలం యర్రగుంట గ్రామంలో ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం లో సిబ్బంది వివిధ రకాల క్యాడర్లో సుమారు 14 మంది ఉన్నప్పటికీ ప్రభుత్వ దవాఖాన వ్యాధులకు నిలయంగా మారింది. పట్టణ పరిధిలో ఉన్న ఆయుష్మాన్ ఆరోగ్య మందర్ లోని డిప్యూటీషియన్ సిబ్బంది గా ముగ్గురు, సూపర్వైజర్ ముగ్గురు, ఇద్దరు డాక్టర్లు, ఒక ల్యాబ్ టెక్నీషియన్ ఒక్కరు ఫార్మసిస్టు ఇద్దరు స్టాప్ నర్సులు ఓఎస్ ఇద్దరూ సుమారు 14 మంది ఉన్నప్పటికీ ప్రజలకు వైద్యం అందుబాటులో లేదని చెప్పుకోవచ్చు. ఎర్రగుంట ప్రాంతంలోని నివాసం ఉంటున్న అమాయక ప్రజలకు వైద్య సేవలో అందించాల్సిన సిబ్బంది ఎప్పుడు వస్తారో తెలియదు ఎప్పుడు పోతారో తెలియదు అన్నట్లుగా ఉండటం నియోజకవర్గం లోను సంచలనం సృష్టిస్తుంది

**ఎమ్మెల్యే ఇలాకలలో దవాఖాన దుర్భర పరిస్థితి !**

అశ్వారావుపేట నియోజకవర్గం లోని అన్నపరెడ్డిపల్లి పట్టణం సమీపంలో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి కొద్దిపాటి దూరమే ఉండటం చుట్టుపక్కల ప్రజలు సంతోషపడినప్పటికీ అటువంటి సంతోషం ఎన్నో రోజులు నిలవలేదని గిరిజన నాయకులు సైతం మండిపడుతున్నారు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎర్రగుంట ఆయుష్మాన్ ఆరోగ్య మందిరానికి 10 నుంచి 15 కిలోమీటర్ల పరిధి ఉన్నప్పటికీ సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్న ప్రభుత్వ దవాఖానాలను పరిశుభ్రంగా ఉంచటం లో కాంట్రాక్టు సూపర్వైజర్లు కూడా ఇంతటి నిర్లక్ష్యానికి కారకులు అయినప్పటికీ పట్టించుకునే పరిస్థితి లేకుండా పోయిందని ఇటువంటి విధానానికి సుస్థి పలకాలని గిరిజన సంఘాలు సైతం మండిపడుతున్నాయి.

**విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న ఆరోగ్య శాఖ సిబ్బంది.**

ఏజెన్సీ గ్రామాల్లో వర్షాకాలం కావడంతో వ్యాధులు ఉధృత మరింత గా ఉన్నప్పటికీ నివారణ చర్యలు చేపట్టే ఆరోగ్య శాఖ సిబ్బంది విధులు పట్ల నిర్లక్ష్యంగా వహిస్తున్నారు ఎర్రగుంట గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్యం మందరిలో పనిచేస్తున్న సిబ్బంది ఆదివారం కావడంతో అరా కోరి సిబ్బంది కనిపించడంతో గిరిజనలు వైద్యం కోసం దవాఖానాకు వెళ్లే పరిస్థితి కనిపించడం లేదని గ్రామస్తులు మీడియా ముఖంగా తెలుపుతున్నారు. ఇట్టి విషయంపై స్థానిక డాక్టర్ ప్రియాంకను చరవాణి ద్వారా వివరణ కోరగా ప్రభుత్వ ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలోని ప్రభుత్వ స్వీపర్గా ఎవరూ లేరని కాంట్రాక్టర్ సిబ్బంది మాత్రమే ఉన్నారని ఆదివారం సెలవు రోజు కాదని అత్యవసర వైద్యం అయితే తప్పనిసరిగా వైద్యశాలను సంప్రదిస్తామని చెప్పటం కొసమెరుపుగా మారింది.

# వర్షాల కురవాలని పంటలు బాగా పండాలని రైతులు కప్పతల్లి ఆట



**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జూన్,22)** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో ఈ రోజు వర్షాలు కురిసి పంటలు బాగా పండాలనే ఆశయంతో బోయినిపల్లి మండల కేంద్రంలోని రైతులు ఆదివారం వరుణ దేవుణ్ణి భక్తిశ్రద్ధలతో ప్రార్థించారు. సంప్రదాయ విశ్వాసాలను పాటిస్తూ, రోకలికి కప్ప ను కట్టి కప్పపై నీళ్లను పోసి వర్షాలు కురవాలని కప్పతల్లి ఆటను ఆడారు.బోరు బావులు ఎండిపోవడం,వలన పొలాలు వరుసగా ఎండ వేడిమిలో నీళ్లు ఆవిరిఅవుతూ పొలాలు ముదిరిపోవడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. వర్షాలు కురవాలన్న ఆకాంక్షతో, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో చిన్నారులు, మహిళలు కలసి వర్షాలు కురవాలని కప్పతల్లి ఆటను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని దేవాలయాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.రైతుల ఆకాంక్షకు ప్రకృతి అనుకూలంగా ఉండాలని, త్వరలోనే వర్షాలు కురిసి రైతుల శ్రమ ఫలించాలన్నది అందరి ఆకాంక్ష.

# 23 తేదీన కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం.



**సంగారెడ్డి జూన్ 22.(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....** సంగారెడ్డి జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో 23వ తేదీన ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి ప్రావి ణ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపా రు. ఉదయం 10:30 నుంచి మధ్యా హ్నం 1:30 గంటల వరకు అధికా రులు నేరుగా వినతి పత్రాలు స్వీక రిస్తారని తెలిపారు. సమస్యలను అక్కడి కక్కడే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# వేములవాడ రాజన్న సేవలో సినీ నటుడు ప్రణయ్ హనుమండ్లు



**వేములవాడ, జూన్,22, తెలంగాణ పత్రిక.** దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీరాజ రాజేశ్వరస్వామివారిని సినీనటుడు ప్రణయ్ హనుమండ్ల (వెండి తెర,బుల్లి తెర నటుడు) మహాలక్ష్మి, ప్రతిఘటన రుతుగీతం,రామసక్కని సీత,చదరంగం, బొమ్మరిల్లు లాంటి అనేక సీరియల్స్ తో పాటు ఆర్ నారాయణ మూర్తి అన్నదాతా సుఖీభవ సినిమాలో మొదటి సారిగా నటించినట్లు చెప్పారు. స్వామివారిని కుటుంబ సమేతంగా దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. స్వామివారి దర్శనం బాగా జరిగేలా చూసుకున్న ఆలయ అధికారులకు ప్రత్యేక ధన్యవా దాలు తెలిపారు. స్వామివారి దర్శనం తర్వాత అర్చకులు వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# నారాయణపురం శక్తి కేంద్రం బిజెపి రచ్చబండ కార్యక్రమం.



చిలుకూరు : జూన్ 22 ( తెలంగాణ పత్రిక ప్రతినిది )

చిలుకూరు మండల పరిది లోని నారాయణపురం గ్రామం లో నారాయణపురం శక్తి కేంద్రం పరిధిలో బిజెపి రచ్చ బండ కార్యక్రమాన్ని సీనియర్ నాయకులు డాక్టర్ కట్టెకోల వెంకన్న ఆధ్వర్యంలో నిర్వహిం చడం జరిగింది. ఈ సందర్భంగా రచ్చబండ కార్యక్రమంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ అమలు చేయని హామీలను అమలు చేయాలని మండల పార్టీ అధ్యక్షులు పారెల్లి మహేష్ డిమాండ్ చేస్తూ తెలిపారు. ఈ కార్యక్రమంలో కట్టెకోల దనమూర్తి గౌడ్, వెంకన్న గౌడ్ లను రాష్ట్ర పార్టీ నాయకులు శంకర లింగారెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఇస్లావత్ రవి నాయక్, బోలెపంగు కాశయ్య, మండల సీనియర్ నాయకులు నాగచారి, కొడారు రాము, మీసాల మట్టయ్య మండల ఉపాధ్యక్షులు బోడ అనిల్, ప్రధాన కార్యదర్శి కొండ శీను, గిరిజన నాయకులు పాండు నాయక్, ముక్క ఎల్లయ్య గౌడ్, రణబోతు శ్రీనివాసరెడ్డి,నక్క వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో కానిస్టేబుల్

- కానిస్టేబుల్ పద్మా వార్ ప్రకాష్ . అంతః క్రియలలో పాల్గొన్న జిల్లా ఎస్పీ
- తక్షణ సహాయం కింద కుటుంబ సభ్యులకు 30000 ఆర్థిక సహాయం అందజేత.
- కుటుంబ సభ్యులకు జిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చాన్న జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ ఐపీఎస్.





తెలంగాణ పత్రిక- బోథ్ ఆదిలాబాద్ ఆర్సీ- జూన్ 22 :-

ఆదిలాబాద్ టు టౌన్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తున్న 1998 బ్యాచ్కు సంబంధించిన కానిస్టేబుల్ పద్మావార్ ప్రకాష్ ఉట్నూరు నుండి ఆదిలాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ కు కోర్టు విధుల నిమిత్తం వస్తున్న సందర్భంలో ప్రయాణంలో బస్సు నందు గుండెపోటు రావడంతో ఇంద్రవెల్లి వద్దకు రాగానే అంబులెన్స్ లో ఆదిలాబాద్ లోని రిమ్స్ ఆసుపత్రికి తరలించడం జరిగింది, బస్సులో ప్రయాణికులు సిబ్బంది సిపిఆర్ చేసి బతికించే ప్రయత్నం చేసిన ఎలాంటి ఉపయోగం లేక పోయింది, ఆస్పత్రి వర్గాలు మరణించారని ధృవీకరించడం జరిగింది. ఈ సందర్భంలో ఉట్నూర్ టు చెందిన ప్రకాష్ అంతక్రియలలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ స్వయంగా పాల్గొని పార్తివదేహానికి పూలతో నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బందిని కోల్పోవడం బాధాకరం అని తెలుపుతూ, యుక్త వయస్సులో ఎలాంటి అనారోగ్య బారిన పడకుండా సిబ్బంది వ్యాయామం నిర్వహిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ఉండాలని తెలిపారు. తక్షణ సహాయం కింద కుటుంబ సభ్యులకు అంతక్రియల ఖర్చుల నిమిత్తం 30 వేల రూపాయలను అందజేయడం జరిగింది. కుటుంబ సభ్యులకు ఎలాంటి అసౌకర్యం కలిగిన, ఎలాంటి సమస్యలున్న జిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు. స్వర్గస్తులైన ప్రకాష్ కు భార్య ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు సిహెచ్ కరుణాకర్ రావు, జి మొగిలి, ఎస్సై మనోహర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు సీలింగ్ ఫ్యాన్ పసికందు పై ఊడి పడింది.....

**నిర్లక్ష్యం ఎవరిది సిబ్బందిదా.... లేదా తల్లి బిడ్డలద...**

**రెండు రోజుల పసిపాపకు గాయాలు**



తెలంగాణ పత్రిక-బోథ్ ఆదిలాబాద్ ఆర్సీ- జూన్ 22 :-

ప్రమాదవశాత్తు పసికందుపై సీలింగ్ ఫ్యాన్ ఊడి పడింది. స్థానికుల వివరాల ప్రకారం... ఘటన ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలంలోని స్థానిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో ఈ ఘటన చోటు చేసుకుంది.... అదే మండలం లోని కొద్దుగూడ గ్రామానికి చెందిన పాయల్ అనే మహిళ రెండు రోజుల క్రితం ప్రసావ వేదనతో వచ్చి గుడిహత్నూర్ ప్రాథమిక ఆసుపత్రిలో పండంటి ఆడపిల్లకు జన్మనిచ్చింది. అయితే ఆదివారం రోజు ఉదయం తల్లి పాయల్ తన పాపను నిద్రపుచ్చి సేద తీరే సమయంలో అకస్మాత్తుగా సీలింగ్ ఫ్యాన్ బెడ్ పై ఊడి పడింది . ఈ ఘటనలో పాపకు గాయాలు అయ్యాయి. విధులు నిర్వహించే సిబ్బంది నిర్లక్ష్యంతోనే ఈ ప్రమాదం జరిగిందని, హాస్పిటల్ సిబ్బంది అప్రమత్తంగా ఉంటే ఈ ప్రమాదం జరిగేది కాదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పసిపాపను చికిత్స కోసం జిల్లా కేంద్రంలోని రూమ్స్ కు తరలించినట్టు స్థానికులు తెలిపారు. ఈ పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# మాట్లాడుతున్న పోట్ల దంపతులు

**బి ఆర్.ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్టు ప్రజాస్వామ్యకం పోట్ల దంపతులు**

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 22)

భారత రాష్ట్ర సమితి పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని అక్రమంగా ప్రభుత్వం అరెస్టు చేయటం ప్రజాస్వామేకమని సీనియర్ పార్టీ జిల్లా నేత పొట్ల శ్రీనివాసరావు సతీమణి మాజీ జెడ్పిటిసి సభ్యురాలు పొట్ల కవితలు శనివారం తీవ్రంగా ఖండించారు. ఎలాంటి నోటీసులు లేకుండా శంషాబాద్ ఎయిర్పోర్టులో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని అరెస్టు చేసి ప్రజాస్వామ్యాన్ని ఈ ప్రభుత్వం ఖూనీ చేసిందని వారు తీవ్రంగా ఖండించారు. ఇది ప్రజా పాలన కాదు రాచరిక పాలన నియంత పాలన ఎమర్జెన్సీ పాలన ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశ్నిస్తుంటే జీర్ణించుకోలేక ఈ విధంగా అక్రమ అరెస్టులు చేస్తున్నారని వారు తెలియజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకుల పైన అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయడంలో ఉన్న శ్రద్ధ ఇచ్చిన హామీలు అమలు చేయ డంలో లేదని చెప్పారు. అక్రమ కేసుల తో అరెస్టులు చేసి మా స్థైర్యాన్ని దెబ్బతీయ లేరని మమ్మల్ని భయపెట్టలేరని మీరెన్ని అక్రమ కేసులు పెట్టిన ధైర్యంగా ఎదుర్కొంటామని కోర్టులపై మాకు పూర్తి విశ్వాసం ఉందని వారు చెప్పారు. కాంగ్రెస్ పార్టీ పరిపాలన వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండ కడుతూనే ఉంటామని తక్షణమే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని బేసరత్తుగా వెంటనే విడుదల చేయాలని వారు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. రానున్న కాలంలో ఇందిరమ్మ ఇండ్లు రైతులకు సంబంధించినటువంటి విత్తనాలు ఎరువులు కు సంబంధించినటువంటి సదుపాయాలను తక్షణమే ప్రభుత్వం కల్పించాలని అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందించే విధంగా ప్రభుత్వం ముందుకు సాగాలని అలా చేయని పక్షంలో ప్రభుత్వం పైన పోరాడి అర్హులైన వారికి వాటిని సాధించుకునే విధంగా ముందుకు సాగుతా మనిపోట్ల దంపతులు ప్రభుత్వానికి హెచ్చరించారు.



# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం....మాజీ సర్పంచ్ ఎల్ ఎన్ రెడ్డి



ఆమనగల్లు జూన్ 22తెలంగాణ పత్రిక

రంగారెడ్డి జిల్లా కడ్తాల మండల కేంద్రానికి చెందిన నార్లకంటి మల్లేష్ అనారోగ్యంతో బాధపడు తూ కొద్దిరోజుల క్రితం హైదరా బాద్ ఉస్మానియా ప్రభుత్వా సుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న స్థానిక మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి(ఎల్ న్ రెడ్డి) మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, మృతుడి కుటుంబానికి 5,000/- ఆర్థిక సహాయం అందజేశారు. మృతుడి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని, అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి మాట్లాడుతూ రాజకీయాలకు తావివ్వకుండా ప్రజల కోసం నిరంతరం పనిచేస్తూ ఉంటామనీ తెలిపారు. సమాజ శ్రేయస్యే తమ ధ్యేయ మని, మండల పరిధిలో ఎవరికి ఏ ఆపద వచ్చినా మేమున్నామని భరోసా ఇచ్చా రు. బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణయ్య, లక్ష్మీ నారాయణ, రామచంద్రయ్య, శేఖర్, నాగార్జున, సత్యనా రాయణ తదితరులు ఉన్నారు.

# మాదకద్రవ్య రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యం: ఇన్స్పెక్టర్ బాలకృష్ణ.

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 22)

మాదకద్రవ్య రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమైనదని ఖమ్మం టూ టౌన్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక అవగాహన కార్యక్రమాల నిర్వహణలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నగరంలోని రేవతి సెంటర్ చెందిన యువత కు అవగాహన కార్యక్రమం స్థానిక కవిత డిగ్రీ కాలేజ్ లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ సరదా కోసం మొదలైన అలవాటు.. మత్తులోకి నెడుతోందని, గతంలో సిగరెట్, మద్యంతో సరిపెట్టుకునే యువత.. ఇప్పుడు నిషా కోసం గంజాయి, మాదకద్రవ్యాల బారినపడి మత్తుకు బానిసలవుతున్నారని అన్నారు. సమాజంలోని మాదకద్రవ్యాల ముప్పును అంతం చేసే లక్ష్యంతో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఇప్పటికే పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా నిర్మూలన కోసం నషాముక్త్ భారత్ అభియాన్ ద్వారా ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. మాదక ద్రవ్యాలకు ప్రభావితమైన వారిని ఆ మహమ్మారి వ్యవసనాల నుండి బయట పడేసేందుకు డి ఎడిక్షన్ కేంద్రాలు కూడా నిర్వహిం చబడుతున్నాయన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాల కు నేటి యువత బానిసలై తమ ఉజ్వల భవిష్య త్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా ఉండేలా అన్ని పాఠశాలలు, కళాశాలల్లో మాదకద్రవ్యాల వినియోగం కారణంగా కలిగే దుష్ప్రభావాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాదకద్రవ్యాల బానిసలై విముక్తిపొందిన వారితో మాదకద్రవ్యాల దుష్ప్రభావాలను గురించి తెలియజేసినట్లైతే , యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా రక్షించవచ్చన్నారు.





# భాజాపా మండల అధ్యక్షుడిని సన్మానించిన వాల్మీకి సంఘం నాయకులు



వనపర్తి జిల్లా చిన్నంబావి మండల

తెలంగాణ పత్రిక తేదీ జూన్ 22

చిన్నంబావి మండల బిజెపి మండల పార్టీ అధ్యక్షుడిగా నియమితులైన బొగ్గు కురుమయ్యను వాల్మీకి సోదరులు ఘనంగా సన్మానించారు. ఈ సం దర్భంగా బొగ్గు కురుమ య్య మాట్లాడుతూ మండల కేంద్రంలోనీ వాల్మీకి సోదరు లు ఒక పార్టీ ముఖ్య నాయ కున్ని అన్ని పార్టీల వాళ్ళు సత్కరించడం మహాద్భుతమైన అనుభూతిని ఇచ్చిం దన్నారు. బిజెపి పార్టీ తనపై నమ్మకంతో మండల స్థాయిలో ఉన్నత పదవికీ అవకా శం కల్పించిందని పార్టీ లక్ష్యాలను ప్రజలకు వివరిస్తామని,పార్టీ బలోపే దానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రామ కృష్ణ,సుధాకర్ నాయుడు, సత్యనారాయణ,రాజ్ కుమార్,తిరుపాలు, వెంకటేష్ నాయుడు,మధు,గోపినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కొడిమ్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా అధికారి సందర్శన.

**జిల్లా మాత శిశు అధికారి డాక్టర్ జయపాల్ రెడ్డి**



కొడిమ్యాల జూన్ 22.తెలంగాణ పత్రిక .

కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా మాత శిశు సంరక్షణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ జయపాల్ రెడ్డి సందర్శించారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చిన 20 మంది గర్భిణీ స్త్రీలను పరీక్షించి వారి ఆరోగ్య స్థితిని అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ గర్భవతులు అందరూ కూడా పౌష్టికరమైన ఆహారాన్ని తీసుకుంటూ,వైద్యాధికారుల సలహా మేరకు మందులు వాడుకోవాలని అందరూ కూడా ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు చేయించుకోవాలని తెలిపారు. మాత శిశు ఆసుపత్రి యందు నార్మల్ డెలివరీలకు ప్రాధాన్యతని ఇస్తారు, డెలివరీ టైంలో వైద్యులు అందుబాటులో ఉండి డెలివరీలను చేస్తారు కాబట్టి అందరూ కూడా మాత శిశు ఆస్పత్రికి వచ్చి డెలివరీలు చేయించుకోగలరని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా మాత శిశు సంరక్షణ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జైపాల్ రెడ్డి, మండల వైద్యాధికారులు డాక్టర్ నరేష్, డాక్టర్ పరమేశ్వరి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజశేఖర్, సూపర్వైజర్ శ్యామ్ మరియు వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశం



వనపర్తి జిల్లా,చిన్నంబావి మండల

తెలంగాణ పత్రిక తేదీ జూన్22:

సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి బొలమోని దర్గేష్, చిన్నంబావి మండల ప్రధాన కార్యదర్శి నక్క సుధాకర్, కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం విధి విధానాలు వివరించారు. సమాజంలో రోజు రోజుకు పెరుగుతున్న అవినీతి అక్రమాలపై అధికారులను ఎప్పటికప్పుడు ప్రశ్నించి ప్రజల పక్షాన ధైర్యంగా నిలవాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం సమాజంపై బాధ్యత గల ప్రతి పౌరుడికి వజ్రాయుధం లాంటిదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి బొలమోని దర్గేష్ మాట్లాడుతూ చట్టం నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి బయటకు తీస్తూ సమాచార హక్కు చట్టం గురించి పౌరులకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, రాష్ట్ర కార్యవర్గం, రాష్ట్ర నలు మూలల నుండి వివిధ జిల్లాల ప్రధాన కార్యదర్శులు, వివిధ మండలాల కార్యదర్శులు పాల్గొన్నారు.

## కేతినేని వెంకటేశ్వర్లు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ & ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 22)



ఖమ్మం రఘునాథపాలెం మండలం కోయచలక గ్రామం నందు ఇటీవల అనారోగ్యంతో మరణించిన నామా వెంకటేశ్వర రావు మామగారైన కేతినేని వెంకటేశ్వర్లు చిత్రపటానికి నివాళులర్పించి, వారి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ & ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్.ఈ కార్య క్రమం లో నున్నా శ్రీనివాస్, కొర్లపాటి రామారావు, మాదంశెట్టి హరిప్రసాద్, నున్నా వెంకటేశ్వర్లు, తోట వెంకటేశ్వర్లు, చెరుకూరి బిక్షమయ్య, నల్లమోతు వెంకటేశ్వర్లు, దొండపాటి వెంకటేశ్వర్లు, నున్నా గౌరీ శంకర్, నున్నా రమేష్, చలమల రామకృష్ణ, పైడిముక్కల వెంకటేశ్వర్లు, కలకోట వెంకటేశ్వర్లు, కొర్లపాటి రవి, చుంచు విజయ్ కుమార్, చావా శ్రీనివాస రావు మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

## కాపు సంఘం సికింద్రాబాద్ ఆధ్వర్యంలో మున్నూరు కాపు మెరిట్ స్టూడెంట్స్ కు స్కాలర్ షిప్ లు పంపిణీ

- కాపు సామాజిక వర్గానికి కాపు సంఘం ఎల్లవేళలా అండగా ఉంటుంది

సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూన్22 తెలంగాణ పత్రిక :





పేద కాపు సామాజిక వర్గానికి చెందిన తల్లి దండ్రులు లేని పిల్లలకు చదువులకు ఎలాంటి ఇబ్బందులే లేకుండా కాపు సంఘం ఆర్థిక సాయం అందిస్తుందని,కాపు సంఘం సభ్యులు చెప్పారు.సికింద్రాబాద్ కాపు సంఘం ఆధ్వర్యంలో 126 మంది మున్నూరు కాపు విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను కాపు సంఘం నాయకులు అందజేశారు.స్థానిక కాపు సంఘ భవనంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఎంబీబీఎస్,బీటెక్,డిగ్రీ,ఇంటర్,స్కూల్ విద్యార్థులకు రూ.8.50 లక్షల స్కాలర్షిప్లను అందజేశారు.ఎంబిబిఎస్ స్టూడెంట్స్ కు రూ.15 వేలు,బిటెక్ వారికి రూ.10,000, డిగ్రీ స్టూడెంట్స్ కు రూ.8వేలు,ఇంటర్ వారికి రూ.5000, స్కూల్ విద్యార్థులకు రూ.3000 చొప్పున స్కాలర్షిప్లను అందజేశారు.వచ్చే సంవత్సరం ఇంకా ఎక్కువ మంది స్టూడెంట్స్ కు స్కాలర్షిప్లను అందజేస్తామని జనరల్ సెక్రటరీ గున్నాల శ్రీనివాసరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాపు సంఘం ప్రెసిడెంట్ హరిదాస్ కిషన్,ముఖ్య అతిథి సుధాం పాండు, జనరల్ సెక్రెటరీ గున్నాల శ్రీనివాసరావు, కోశాధికారి అన్నం మనోజ్,ట్రస్టీ,ప్రొఫెసర్, డాక్టర్ ఎం.ఆర్ వెంకట్రావు,కాపు సంఘ సభ్యులు,కాపు నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## చింతోజు వారి పుష్పాలంకరణ వేడుకకు హాజరైన గన్నోజు గోవిందమ్మ.

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 22)



ఈరోజు చింతోజు బ్రహ్మచారి,మమారాణి గార్ల పుత్రిక కు పుష్పాలంకరణ వేడుక కే పి జగన్నాధపురం పెద్దమ్మ తల్లి జగదాంబ ఏసీ ఫంక్షన్ హాల్ లో పుష్పాలంకరణ వేడుక కు హాజరైన ఖమ్మం జిల్లా విశ్వబ్రాహ్మణ మహిళా అధ్యక్షురాలు గన్నోజు గోవిందమ్మ చిరంజీవిని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో ఎలగందుల ధనలక్ష్మి గన్నోజు శేషమ్మ సోమవారపు నాగమణి అద్దంకి కళావతి అనంతోజు నిరోషా చాగంటి అనూష దారోజు పద్మ బొడ్డుపల్లి విజయలక్ష్మి బొడ్డు పెళ్లి మౌనిక ఆకోజి అనసూయమ్మ గన్నోజు నాగరత్నమ్మ మరికొందరు పాల్గొన్నారు.

## నంబరు ప్లేట్‌లేని ట్రాక్టర్లతో అక్రమ ఇసుక రవాణా..

అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం.

హుజురాబాద్ జూన్ 22 (తెలంగాణ పత్రిక)



జమ్మికుంట మండలం పరిధి లోని విలాసాగర్, కొండపాక గ్రామాల్లో అక్రమ ఇసుక రవాణా మళ్లీ వేగం పుంజుకుంది. నంబర్ ప్లేట్‌లను తొలగించిన ట్రాక్టర్ల ద్వారా పట్టపగలే పెద్ద ఎత్తున ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. ఈ దందా స్థానికుల కళ్లకు కన్పిస్తున్నా, సంబంధిత అధికారుల స్పందన లేకపోవడం విమర్శలకు తావిస్తోంది.అధికారుల దృష్టికి తీసుకెళ్లినా తగిన చర్యలు తీసుకోకపోవడంతో ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఎవరెవరు ఈ అక్రమ వ్యాపారానికి మద్దతుగా ఉన్నారో బయటపెట్టాలని, వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.ఇసుక మాఫియాను అడ్డుకునేందుకు సంబంధిత శాఖలు కఠిన చర్యలు తీసుకోవాలని, నంబరు ప్లేట్లు లేని ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధే చంద్రబాబు ధ్యేయం.

తెలంగాణకు నష్టం జరిగే పని చంద్రబాబు చేయరు -

టిడిపి పార్టీ పై ప్రజల్లో నేటికీ చెరగని విశ్వసనీయత -

తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు జాతీయ ప్రధాన కార్యదర్శి బక్కాని నర్సింలు -







కోదాడ జూన్ 22 ( తెలంగాణ పత్రిక ప్రతినిధి )

రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు ఎక్కడున్నా బాగుండాలనే చంద్రబాబు కోరుకుంటారని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు జాతీయ ప్రధాన కార్యదర్శి బక్కని నర్సింలు అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెదేపా నియోజకవర్గ కోఆర్డినేటర్ ఒరుగంటి ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. కెసిఆర్ మిత్రుడు జగన్మోహన్ రెడ్డి ప్రగతిభవన్ లో నాడు రాయలసీమను రతనాల సీమ గా చేసేందుకు గోదావరి నీళ్లు అవసరమని అన్నాడని నేడు అల్లుడు హరీష్ రావు బనకచర్ల ప్రాజెక్టు పట్ల అనవసరమైన రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. రెండు తెలుగు రాష్ట్రాలు చంద్రబాబు నాయుడుకి రెండు కళ్ళలాంటివని తెలంగాణకు అన్యాయం చేసే పని చంద్రబాబు నాయుడు చేయబోరని అన్నారు. 2014 రాష్ట్ర విభజన అనంతరం జరిగిన ఎన్నికల్లో కూడా 15 మంది టిడిపి ఎమ్మెల్యేలను గెలిపించి ప్రజలు ఆదరించారని ఆంధ్ర తెలంగాణ ప్రాంతీయ విభేదాల వల్ల ఆంధ్ర పార్టీ అని ముద్ర వేయడం వల్ల పార్టీకి నష్టం జరిగిందన్నారు. ప్రాంతీయ విభేదాలు బలహీనపడిన ప్రజల్లో నేటికీ పార్టీ పట్ల విశ్వాసం ఉందన్నారు. అన్న ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పనిచేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన 200 మంది కార్యకర్తలకు పార్టీ కండువలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి అన్నారు. కోదాడ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఒరుగంటి ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, పార్లమెంట్ కన్వీనర్ కసిరెడ్డి శేఖర్ రెడ్డి, మాజీ రాష్ట్ర కార్యదర్శి ముత్తినేని సైదేశ్వర రావు, కోదాద నియోజకవర్గ పరిశీలకులు నాతాల రామిరెడ్డి, భువనగిరి పార్లమెంట్ కన్వీనర్ కృష్ణమాచారి, గుండ్లపల్లి ఆనంద్, మండవ వెంకటేశ్వర్లు, కోదాడ పట్టణ అధ్యక్షులు జనపనేని కృష్ణ, భయ్యా నారాయణ, వేమూరి సత్యనారాయణ, కోడెవాసు కీసర నాగయ్య, కొమ్మ గాని వెంకటేశ్వర్లు, కొల్లు నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి.

- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నేతలు

హుజురాబాద్ జూన్ 22 (తెలంగాణ పత్రిక)





కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో ఉద్యమకారులకు పేర్కొన్న హామీలను అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు కోరారు. ఆదివారం స్థానిక జమ్మికుంట పట్టణ ప్రెస్ క్లబ్ లో ఫోరం నేతలు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎక్కటి సంజీవరెడ్డి మాట్లాడుతూ.. ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఉద్యమకారుల హామీల అమలు సాధనకు ప్రెస్ మీట్ నిర్వహించినట్లు వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో పెట్టిన అంశాలను మాత్రమే గుర్తు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించేందుకు ఒక కమిటీని వేయాలని సూచించారు. తద్వారా భావితరాలకు ఉద్యమకారుల గురించి తెలిసే అవకాశం ఉంటుందని వెల్లడించారు. సంక్షేమ కార్యక్రమాలలో ఉద్యమకారులకు 20 శాతం వాటా ఇవ్వాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ అవకాశాలు ఇవ్వాలని అన్ని పార్టీలను అడిగారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కో కన్వీనర్ అన్నం ప్రవీణ్ మాట్లాడుతూ..సెప్టెంబర్ 17 లోపు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరు బాటలో నడిచిన ఉద్యమకారులను మరువద్దని విన్నవించారు. 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్ ఉద్యమకారులకు ఇవ్వాలన్నారు. తాము కోరుతున్నవి ఆర్థికేతర అంశాలు మాత్రమేనని స్పష్టం చేశారు. ఉద్యమకారుల పక్షాన వారి సంక్షేమం కోసం ఉద్యమకారుల ఫోరం కొట్లాడుతుందని వెల్లడించారు. ఉద్యమకారుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, జార?oడ్ తరహాలో పింఛన్లు ఇవ్వాలని చెప్పారు. ఉద్యమకారులను గుర్తించేందుకు తొలుత ఓ కమిటీని వేయాలన్నారు.వాసాల రామస్వామి మాట్లాడుతూ.. కాంగ్రెస్ సర్కారు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. 1969 తర్వాత మలిదశ ఉద్యమంలో ఉద్యమకారుల పాత్ర కీలకమైనదని వెల్లడించారు. ఆకుల రాజేందర్ మాట్లాడుతూ.. ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, పింఛన్లు .. మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలు మాత్రమే అని, వాటిని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుతున్నట్లుగా స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎక్కటి సంజీవరెడ్డి, రాష్ట్ర కో కన్వీనర్ అన్నం ప్రవీణ్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు ఆకుల రాజేందర్, వాసాల రామస్వామి, మండల టౌన్ అధ్యక్షులు పొట్లల మల్లేష్, నారపల్లి అంజన్న, కారింగుల రాజేందర్, బిజిగిరి శ్రీకాంత్,రామిడి సూర్య, ఇటుకల గణేష్, పచ్చిమట్ల భానుతదితరులు పాల్గొన్నారు.

# కౌశిక్ రెడ్డి ఒక రాజకీయ జోకర్..ప్రణవ్..

- కేసీఆర్ కాళేశ్వరం,కేటీఆర్ కారు రేసింగ్,కవిత లిక్కర్ స్కాంల చుట్టూ తిరుగుతూ ఉంటే.ఇవి సరిపోక కౌశిక్ రెడ్డి అనే ముల్లకంపను మీ చుట్టూ తగిలించుకుంటున్నారు.
- బెదిరింపులు,వసూళ్ళు ఇదే కౌశిక్ రెడ్డి రాజకీయం
- బెదిరింపు కేసుకు,కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదు.
- బాధిత మహిళా ఫిర్యాదు చేస్తే అది ఫాల్సుకేసా?.
- దమ్మక్కపేటలో పైప్ లైన్ పనులకు శ్రీకారం.
- హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి మా లక్ష్యం..

హుజురాబాద్ జూన్ 22 (తెలంగాణ పత్రిక)





హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని,ఏళ్ళుగా ఎదురుచూస్తున్న ప్రజల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కొక్కటిగా పరిష్కారం చూపిస్తున్నామని,భవిష్యత్ లో మరిన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం రోజున హుజురాబాద్ పట్టణ పరిధిలోని దమ్మక్కపేటలో 20లక్షలతో చేపట్టిన పైప్ లైన్ పనులను ప్రారంభం చేశారు.అనంతరం ప్రణవ్ మీడియాతో మాట్లాడుతూ కల్వకుంట్ల కుటుంబానికి తొత్తులుగా మారిన వ్యక్తులు ఎవరు తప్పు చేసిన అది ఒప్పు అన్నట్లుగా కేటీఆర్, హరీష్ రావు మాట్లాడడం సిగ్గుచేటని,అసలు కేసు ఎందుకు అయ్యిందో బీఆర్ఎస్ నాయకులు గమనించాలని అన్నారు. ఒక గ్రానైట్ వ్యాపారిని బెదిరించి 50 లక్షల రూపాయలు ఇస్తావా,చస్తావా అని బెదిరిస్తే వ్యాపారి భార్య సుజేదిరి పోలీసు స్టేషన్ లో కేసు పెడితే పోలీసులు కేసు నమోదు చేశారని,ఏదో ఉద్యమం చేసి రిలీజ్ అయిన వ్యక్తిలాగా సోషల్ మీడియాలో కౌశిక్ రెడ్డి బిల్డప్ ఇవ్వడం చూస్తే ప్రజలు నవ్వుకుంటున్నారని,ఎలాంటి తప్పు చేయకపోతే ముందస్తు బెయిల్ కు ఎందుకు వెళ్లాడని?ఒక ఎమ్మెల్యే స్థాయిలో ఉన్న వ్యక్తి చిల్లర వీధిరౌడీలాగా,రాజకీయ జోకర్ లాగా ప్రవర్తించడం సిగ్గుచేటని అన్నారు.మహిళ ఫిర్యాదు చేస్తే ఆ కేసు మీకు ఫాల్సు కేసులాగా కనపడుతుందా అని కేటీఆర్,హరీష్ రావు ను ప్రశ్నించారు.ఇదే కౌశిక్ రెడ్డి ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు 25 లక్షలు ఇచ్చాను అని వ్యాపారి చెప్పింది నిజం కాదా అని,నియోజకవర్గంలో అనేక మందిని ఇబ్బందులకు గురి చేసింది కౌశిక్ రెడ్డి,స్వయంగా బాధితులే ప్రెస్ మీట్ పెట్టి చెప్పారని,ఇంకోసారి కౌశిక్ రెడ్డి స్థాయికి మించిన మాటలు మాట్లాడితే గ్రామాల్లో తిరగనియ్యమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ పట్టణ,మండల అధ్యక్షులు,మహిళా అధ్యక్షురాలు, ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీ నాయకులు,సీనియర్ నాయకులు, కార్యకర్తలు,గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నక్సలైట్ల పేరుతో మేధావులను చంపటం దేశ భవిష్యత్తుకు ప్రమాదకరం

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 22)







స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేస్తేనే పంటలకు నిజమైన గిట్టుబాటు ధర లభిస్తుంది సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు కొనిజర్ల: కేంద్ర ప్రభుత్వం నక్సలైట్ల పేరుతో దేశంలో వామపక్ష మేధావులను చంపటం జైల్లో పెట్టడం దేశ భవిష్యత్తుకు ప్రమాదకరమని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు అన్నారు శుక్రవారం సాయంత్రం మండలంలోని పెద్ద మునగాల అమరజీవి కామ్రేడ్ అప్పన లాలయ్య ఇంటి వద్ద పిట్టల రాంబాబు అధ్యక్షతన జరిగిన సిపిఐ గ్రామ శాఖ మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ వికలాంగుడైన సాయిబాబాను దేశద్రోహం సాకుతో అనేక సంవత్సరాలు విచారణ లేకుండా జైల్లో పెట్టడం వలన మరణించాడని ఇంకా వరవరరావు దభోల్కర్ లాంటి అనేక మంది వామపక్ష మేధావులను దేశభక్తులను ప్రశ్నించే గొంతులను ఎటువంటి విచారణ లేకుండా అక్రమ అరెస్టులు చేసి జైళ్లలో పెట్టి హింసకు గురి చేస్తున్నారని ఇది అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు భారతదేశ 75% వ్యవసాయ మీద ఆధారపడి జీవిస్తున్నారని కానీ ఆరుగాలం వ్యవసాయం చేస్తున్న రైతులు పంటలకు గిట్టుబాటు ధర లేక అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు రైతులు పండించిన పంటలకు శాశ్వతంగా నిజమైన గిట్టుబాటు ధర లభించాలంటే స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయటమే ఏకైక మార్గమని అన్నారు మహాసభలో పాల్గొన్న సీపీఐ వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ ఎర్రబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు రైతు రుణమాఫీ రైతు భరోసా ఇందిరమ్మ ఇల్లు తులం బంగారం వితంతు వికలాంగులకు వృద్ధాప్య పెన్షన్లు పెంపుదల వంటి హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు అనంతరం గ్రామసభలో పెద్దమునగాల గ్రామ శాఖ సిపిఐ కార్యదర్శిగా తలారి కృష్ణ సహాయ కార్యదర్శులుగా బన్నె నరసింహారావు సుంకర రాధాకృష్ణ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ మహాసభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు వెంకటేశ్వరరావు గోపవరం సొసైటీ డైరెక్టర్ పాపగంటి సుదర్శన్ సిపిఐ మండల నాయకులు అర్వన శ్రీనివాసరావు సీనియర్ నాయకులు దాసరి పెద్ద వెంకయ్య గంజి నరసయ్య తుప్పటి కోటయ్య ఏపూరి భాస్కరరావు సోలా కోటయ్య కొంగర వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.. అనంతరం గ్రామంలో ఇతర పార్టీల నుండి కార్యకర్తలు భాగం హేమంతరావు సమక్షంలో సిపిఐ లో చేరినారు వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించడం జరిగినది.


# దశాబ్దాల గిరిజనుల కల నెరవేరింది..!

..జగన్నాథపూర్ వంతెన నిర్మాణానికి 17.50 కోట్ల నిధులు



**రాయికల్ జూన్ 22(తెలంగాణ ప్రతిక):**
జగన్నాథపూర్,బోర్నపల్లి వంతెన నిర్మాణం గిరిజనుల దశాబ్ద కలవని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా రాయికల్ మండలం జగన్నాథపూర్,బోర్నపల్లి గ్రామాలను కలుపుతూ వంతెన నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంబంధిత మంత్రికి మాజీ మంత్రి జీవన్ రెడ్డి వినతి పత్రం అందించగా బ్రిడ్జ్,రహదారి నిర్మాణానికి 17.50 కోట్ల నిధులు మంజూరుకు జీ ఓ 207 ఉత్తర్వులు జారీ చేయడంపై మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆదివారం రాయికల్ పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేక శాఖ మంత్రి అడ్డూరి లక్ష్మణ్,మాజీ మంత్రి జీవన్ రెడ్డి చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాయికల్ మండలంలోని నూరు శాతం గిరిజన ప్రాంతమైన జగన్నాథపూర్ గ్రామ ప్రజలు ఏళ్ల తరబడి వంతెన నిర్మాణం కోసం ఎదురుచూస్తున్నారని,జగన్నాథ్ పూర్ బోర్నపల్లి వంతెన నిర్మాణానికి ఉత్తర్వులు జారీ చేయడంతో దశాబ్దాల గిరిజనుల కల నెరవేరిందని హర్షం వ్యక్తం చేశారు.వంతెన నిర్మాణంతో పాటు గిరిజన ఆవాస ప్రాంతాల వరకు బీటి రోడ్డు ఏర్పాటు చేయనున్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం 8 సంవత్సరాల క్రితం బ్రిడ్జ్ నిర్మిస్తానని హామీ ఇచ్చినప్పటికీ అమలుకు నోచుకోలేదు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలకు బ్రిడ్జ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరుకు నిదర్శనం అన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డితోపాటు,మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ కు మాజీ మంత్రి జీవన్ రెడ్డి లకు మండల ప్రజలు,గిరిజనులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,మండల ప్రధాన కార్యదర్శి మహేందర్ గౌడ్,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి షాకీర్,హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్, యూత్ కాంగ్రెస్ మండల,పట్టణ అధ్యక్షులు ఏలేటి జలంధర్ రెడ్డి,బత్తిని నాగరాజు,నాయకులు ఎద్దండి భూమారెడ్డి,కొయ్యేడి మహిపాల్ రెడ్డి,బాపురపు నర్సయ్య,బత్తిని భూమయ్య,వాసం దిలీప్,కోడిపెల్లి ఆంజనేయులు,పరాచ శంకర్,ఉప్పు లక్ష్మణ్, పెందూరు మారుతి,కొమ్ముల ఆదిరెడ్డి,కడకుంట్ల నరేష్,మోబిన్,మంద రమేష్, భూక్య రాకేష్ నాయక్,తలారి రాజేష్,బాపురపు రాజీవ్,జక్కుల సాగర్, రాజారెడ్డి, అశోక్ ,శివ,రాజేష్,ఆనంద్,సంతోష్, భూమయ్య,రాజేందర్,రవీందర్, రమేష్, ప్రసాద్, సాయి,శ్రీనివాస్,జగన్నాథపూర్,బోర్నపల్లి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్ ను కేంద్ర ప్రభుత్వం ఆపాలి,మావోయిస్టులతో చర్చలు జరపాలి



**కామారెడ్డి, జూన్ 22,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**
కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను చంపడాన్ని ఖండిస్తూ కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి జిల్లా మాజీ యూత్ జాయింట్ సెక్రటరీ అజ్జుబాయ్ స్పందిస్తూ మావోయిస్టులు చర్చలకు సిద్ధం అని సంకేతాలు ఇచ్చినప్పటికీ చంపడం హీనమైన చర్య అన్నారు మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం తక్షణం చర్చలు జరిపి శాంతియుత వాతావరణం నెలకొనేల కాల్పులు విరమణ ఆపరేషన్ కగార్ ను నిలిపివేసి,కర్రె గుట్టల్లో మోహరించిన పారామిలిటరీ బలగాలనూ ఉపసంహరించుకోవాలని అజ్జుబాయ్ కోరారు

# ఆర్ బి వి ఆర్ ఆర్ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భూమి రెడ్డి సంతాప సభ






**కరీంనగర్ టౌన్, జూన్ 23(తెలంగాణ పత్రిక)**
కరీంనగర్ జిల్లా ఆర్ బి వి ఆర్ ఆర్ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఒంటేరి భూమి రెడ్డి సంతాప సభను సీతారాంపూర్ లోని ఆర్ బి వి ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. మొదటగా వేదిక వద్ద గల ఏర్పాటుచేసిన భూమిరెడ్డి చిత్రపటానికి వారి కుమారుడు సూర్యనారాయణ రెడ్డి,వారి కుటుంబ సభ్యులు పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం రెడ్డి సంక్షేమ సంఘం బాధ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించి. రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం వారు చేసినటువంటి సేవలను కొనియాడారు. రెడ్డి కులస్తులకే కాకుండా కరీంనగర్ జిల్లా ప్రజలకు ఎంతో వైద్య సేవలను అందించారని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రెడ్డి బంధువులు పాల్గొని భూం రెడ్డికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్ బి వి ఆర్ ఆర్ సంక్షేమ సంఘం కార్యదర్శి బండ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ వారు రెడ్డి సంక్షేమ కోసం ఎంతో కృషి చేశారని ఆర్ బి వి ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ నిర్మించుటకు ల్యాండ్ సేకరణకు గాని, ఫంక్షన్ హాల్ నిర్మాణానికి గాని, అదేవిధంగా బీఈడీ కాలేజీ ఏర్పాటుకు వారు ఆర్థికంగా ఎంతో సహాయం చేశారని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. వారి సేవలను మరువబోమని వారిలోటు మారెడ్డి కులస్తులకే కాకుండా వారి కుటుంబ సభ్యులకు ప్రజలకు పూడ్చలేని లోటన్నారు. ఈ కార్యక్రమంలో భూమిరెడ్డి కుటుంబ సభ్యులతో పాటు మాజీ ఎమ్మెల్యే ఉచ్చిడి మోహన్ రెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు నరహరి జగ్గారెడ్డి, బద్ధం మోహన్ రెడ్డి, కేశవరెడ్డి, అల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ కార్యదర్శి పింగిలి రవీందర్ రెడ్డి, వి అంజనా రెడ్డి,పలువురు రెడ్డి, సంఘం బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల్లో 42% బీసీలకు రిజర్వేషన్ కల్పించిన తర్వాతనే ఎన్నికలకు వెళ్లాలి

**బీసీ జన సభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారామ్ యాదవ్ డిమాండ్**



**సిద్దిపేట జూన్ 22 తెలంగాణ పత్రిక**
దేశంలో, రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగి ఉండటం తోపాటు ఎంతో గొప్ప చరిత్ర, సంస్కృతి ఉన్న యాదవులకు మంత్రివర్గంలో చోటు కల్పించకుండా మంత్రి వర్గాన్ని విస్తరించడం అత్యంత దుర్మార్గమని బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారామ్ యాదవ్ అన్నారు. ఆదివారం ఉదయం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో యాదవుల ఆత్మగౌరవ సభ పోస్టర్ ఆవిష్కరణ కు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుల పాలన, కుటుంబ పాలన చేస్తున్నారని ఆయన విమర్శించారు. కామరెడ్డి బిసి డిక్లరేషన్ లో భాగంగా బీసీలకు ముఖ్యంగా యాదవులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని ఆరోపించారు. స్థానిక సంస్థల్లో 42% బీసీలకు రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో యాదవులకు మంత్రి పదవితో పాటు ఎమ్మెల్యేలుగా, ఎమ్మెల్సీలుగా, కార్పొరేషన్ చైర్మన్లుగా అనేక అవకాశాలు ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. యాదవులతోపాటు గతంలో కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా నిలిచిన మున్నూరు కాపు సామాజిక వర్గంతో పాటు ఎంబీసీలకు కూడా మంత్రివర్గంలో చోటు కల్పించాలని రాజారామ్ యాదవ్ డిమాండ్ చేశారు. అలాగే ఈనెల 30న హైదరాబాద్ ఇందిరా పార్క్ ధర్నా చౌక్ దగ్గర జరగబోయే యాదవుల ఆత్మగౌరవ సభను పార్టీలు, సంఘాలకు అతీతంగా జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికలకు ముందు కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న అమలు చేయాలని గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోచబోయిన శ్రీహరి యాదవ్ డిమాండ్ చేశారు. యాదవులకు మంత్రి పదవి ఇవ్వకపోతే స్థానిక సంస్థల్లో తమ సత్తా ఏంటో చూపిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ నెల 30న ఇంద్ర పార్క్ దగ్గర జరిగే యాదవుల ఆత్మగౌరవ సభకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్టు ఆయన ప్రకటించారు. రాష్ట్రంలో అత్యధికంగా 28 లక్షలు ఉన్న యాదవులకు మంత్రి పదవి ఇవ్వకపోవడం సిగ్గుచేటని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్ యాదవ్ అన్నారు. గొల్ల కాపరులకు డైరెక్ట్ బెనిఫిట్ ద్వారా రెండు లక్షలు ఇస్తామని చెప్పి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ కనీసం నట్టల మందులు కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఉందని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యాదవ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణ యాదవ్, సిద్దిపేట జిల్లా అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షుడు మామిండ్ల ఐలయ్య యాదవ్ యాదవ యువత జిల్లా అధ్యక్షులు బొల్లు రాము యాదవ్,యాదవ మహాసభ జిల్లా కార్యదర్శి కాటుక నర్సింలు యాదవ్, మామిండ్ల రాము యాదవ్ ,బొల్లు శ్రీనివాస్ యాదవ్, యాదవ జర్నలిస్ట్ నాయకులు బోయిని మధు యాదవ్ వివిధ పార్టీలు, సంఘాలకు సంబంధించిన నాయకులు హాజరయ్యారు.

# అమరజీవుల త్యాగాలు ప్రజా ఉద్యమాలకు స్ఫూర్తిదాయకం

**సమ సమాజ స్థాపననే అమర జీవులకు ఘన నివాళి**

**ఎంసిపిఐ(యు) పొలిట్ బ్యూరో సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి**




**నర్సంపేట జూన్ 22 తెలంగాణ పత్రిక**
అమర జీవుల త్యాగాలు ఎంతో స్ఫూర్తిదాయకమని సమ సమాజ స్థాపననే అమరవీరులకు ఇచ్చే ఘనమైన నివాళి అని ఎంసిపిఐ(యు) పొలిట్ బ్యూరో సభ్యులు వల్లేపు ఉపేందర్ రెడ్డి అన్నారు. నర్సంపేట పట్టణంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఎం సి పి ఐ (యు) డివిజన్ కమిటీ సభ్యుడు అమరజీవి కామ్రేడ్ కుక్కల యాకయ్య సంతాప సభ డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా అమరజీవి కామ్రేడ్ కుక్కల యాకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జోహార్లు అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కామ్రేడ్ వల్లేపు ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ పుట్టటం చనిపోవడం సహజమైనప్పటికీ కష్టజీవుల కోసం ప్రజా సమస్యల పరిష్కారానికి నీతిగా నిజాయితీగా ఎర్ర జెండా పట్టుకుని కృషి చేసి కడవరకు జీవించిన అమరవీరులకు అమర జీవులకు చరిత్రలో ఒక ప్రత్యేక స్థానం ఉంటుందని అన్నారు. బూర్జువా భూస్వామ్య పెట్టుబడిదారీ వర్గాల అనుకూల పాలకులు ప్రజల శ్రమను దోచుకోవడమే ఏకైక లక్ష్యంగా అందరికీ చెందాల్సిన సంపదను కొద్దిమందికి కట్టబెడుతూ ప్రజలపై భారాలు వేసి కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నారని ఈ క్రమంలో శ్రమజీవులు ఎంత కష్టపడినా కనీస అవసరాలు తీర్చుకోలేని స్థితిలో ఉన్నారని వారికి అండగా కమ్యూనిస్టు కార్యకర్తలు పోరాడుతున్నారని ఈ క్రమంలో కుల మత వర్గ లింగ బేధాలు లేని సంపద అందరికీ దక్కే శ్రమకు తగిన ప్రతిఫలం ఇచ్చే సమ సమాజ స్థాపన కోసం పనిచేస్తున్నారని పాలకవర్గాలు మాయమాటలతో ప్రజలను మభ్యపెట్టి రాజకీయ లబ్ధి కోసం ప్రజలను ఓటర్లుగా చూస్తున్నారు తప్ప సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో కృషి చేయడం లేదని ఇలాంటి పరిస్థితుల్లో నీతి నిజాయితీ విలువలతో పనిచేసే కమ్యూనిస్టు కార్యకర్తలు వారి జీవితాలు ఎంతో ఆదర్శంగా నిలుస్తాయని అలాంటి వారి ప్రాణత్యాగం భవిష్యత్తు తరాలకు ఎంతో స్ఫూర్తిదాయకమని వారి ఆశయ సాధననే అమరులకు ఇచ్చే ఘనమైన నివాళి అవుతుందని ఆ దిశలో కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న నాగెల్లి కొమురయ్య కుటుంబ బాబురావు వంగల రాగసుధ డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి జిల్లా డివిజన్ కమిటీ సభ్యులు దామ సాంబయ్య మోటం సురేష్ బండారి మల్లేష్ మార్త నాగరాజు ఏఐసిటియు జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ మసూద్ డాక్టర్ కోటేశ్వర్ స్థానిక నాయకులు గద్దం స్వరూప పుట్టపాక సునీత యాదగిరి స్వామి కసుబాల సతీష్ అచల నీల చంద్రకళ దేవమ్మ తదితరులతో పాటు అమరజీవి కామ్రేడ్ యాకయ్య కుటుంబ సభ్యులు కాలని వాసులు పాల్గొన్నారు.

# గత కొన్నిరోజుల నుండి కన్పించకుండా పోయిన గద్వాల కు చెందిన నివాసి, సర్వేయర్ తేజశ్వర్ దారుణ హత్య



**గద్వాల్ (తెలంగాణ పత్రిక) జూన్, 22**
జోగులాంబ గద్వాల్ కు చెందిన ప్రైవేట్ సర్వేర్ తేజేశ్వర్ ఆంధ్రప్రదేశ్ లోని పాణ్యం దగ్గర మృతదేహం లభ్యం అయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.కట్టుకున్న అలె కడతెర్చిందా అనే కోణంలో దర్యాప్తు,మృతుడు ఆచూకీ లభ్యంతో అనేక అనుమానాలు ఈ మధ్యకాలంలో అక్రమ సంబంధలతో కట్టుకున్న అలె ప్రియుడు మోజులో పడి హత్యలు జరిగిన సంఘటనలు అనేకం, కామవంచతో కాపురాలు కూల్చుకుంటున్న ఇల్లాలు,ఇంటి యజమానులు, ఆగ్యమ గొచరంగా చిన్నారులు జీవితాలు ప్రవేట్ సర్వేయర్ ను హత్య చేసిన బ్యాంకు ఉద్యోగి అమ్మాయి తల్లితో అక్రమ సంబంధం ఉన్న బ్యాంక్ మేనేజర్ గద్వాల పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు నమోదు పిన్నాపురం చెరువు లో మృతదేహం లభ్యంతేజేశ్వర్ కు కల్లూరు ఎస్టేట్ కి చెందిన అమ్మాయితో ప్రేమ వివాహంలొకేషన్ ఆధారంగా మృతదేహం లభ్యం కర్నూల్ టీ.జీ మాల్ ఓ ప్రముఖ బ్యాంక్ మేనేజర్ తిరుమల రావు దారుణానికి ఓడి కట్టాడు.గద్వాల (రాజావీధినగర్) చెందిన ప్రవేట్ సర్వేర్ గంట.తేజేశ్వర్(32) S/O గంట.జయరాములును హత్య చేశారు.కర్నూల్ లో ఓ బ్యాంక్ మేనేజర్ తిరుమలరావు అదే బ్యాంకులో చిరుద్యోగితో అక్రమ సంబంధం కొనసాగుతోంది. కర్నూల్ పట్టణం కల్లూరుకు చెందిన ఒక మహిళతో అక్రమ సంబంధంలో ఉన్నాడు.మరియు కూతురితో కూడా సంబంధాలు ఉండడంతో అప్పటికే గద్వాలకు చెందిన గంట.తేజేశ్వర్ తో అమ్మాయికి లవ్ ట్రాక్ నడుస్తుంది. లవ్ ట్రాక్ నేపథ్యంలోనే అమ్మాయిని ఇటీవల ప్రేమ వివాహం చేసుకున్నాడు.ఈ నేపథ్యంలో కర్నూల్ ప్రైవేట్ బ్యాంకు మేనేజర్ తిరుమల రావు మరియు తల్లి ఎలాగైనా తేజేశ్వర్ ను హతమార్చాలని కుట్రపద్దారు. బ్యాంక్ మేనేజర్ తిరుమలరావు, తల్లి కలిసి ఎలాగైనా తేజేశ్వర్ ను హతమార్చాలని ల్యాండ్ సర్వే చెయ్యాలని చెప్పి స్నేహితుల ద్వారా రప్పించుకొని ప్రవేట్ సర్వేర్ తేజేశ్వర్ ను హత్య చేశారు. ఐదు రోజుల నుంచి తేజేశ్వర్ కనిపించకపోవడంతో అన్న తేజవర్ధన్ ఫిర్యాదు మేరకు గద్వాల టౌన్ పోలీస్ స్టేషన్ లో తేజేశ్వర్ పై మిస్సింగ్ కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. గద్వాల ఎస్పీ ప్రత్యేక బృందంతో దర్యాప్తు ముమ్మరం చేశారు. నేపథ్యంలో శనివారం రాత్రి కర్నూల్ కు గద్వాల పోలీసులు వచ్చి విచారించారు. బ్యాంక్ మేనేజర్ తిరుమల రావుకు సంబంధించిన స్నేహితులు ఇద్దరినీ విచారించారు. కర్నూల్ 3 టౌన్ సిఐ శేషయ్య సహకారంతో దర్యాప్తు మమ్మరం చేశారు. నేపథ్యంలో పాణ్యం సమీపంలోని పిన్నాపురం చెరువు సమీపంలో తేజేశ్వర్ మృతదేహం ను పోలీసులు మొబైల్ ఫోన్ లోకేషన్ ఆధారంగా గుర్తించారు. పాణ్యం పోలీసుల సహాయంతో మృతదేహాన్ని వెలికి తీశారు. పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించారు. ప్రస్తుతం మృతదేహం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉంది. ఈ హత్యకు సంబంధించి మరికొందరు హస్తము ఉన్నట్లు గద్వాల ఎస్సై . కళ్యాణ్ చెబుతున్నారు.

# విద్యా సంస్థల్లో బుక్స్ విక్రయిస్తున్న స్కూల్ యజమాన్యం పై చర్యలు తీసుకోవాలి

**ఏ ఐ ఎఫ్ బిఎస్ రాష్ట్ర కార్యదర్శి జబ్బర్ డిమాండ్.**



**కామారెడ్డి, జూన్ 22,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**
కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రవేట్ పాఠశాలలో పాఠశాల పక్కన ఒక గది చూసుకొని ఇష్టం వచ్చిన రీతిగా బుక్స్ అమ్ముతూ నయా దందాకు తెర లేపారని ఏఐ ఎఫ్డిఎస్ రాష్ట్ర కార్యదర్శి జబ్బర్ తెలియజేశారు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సదరు యజమాన్యం బుక్స్ అమ్ముతున్న వారితో కుమ్మకై అధిక ధరలకు బుక్స్ పాఠ్యపుస్తకాలు విక్రయిస్తూ దానర్జనే దేయంగా పనిచేస్తున్నాయని ఆయన అన్నారు గతం కంటే ఈ ఏడాది బుక్స్ రేట్లు రణింతలు పెరగడం గమనార్థం ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు దృష్టి పెట్టి స్కూల్ సమీపంలో ఎవరైతే సెటార్లు తీసుకొని అమ్ముతున్న పాఠ్యపుస్తకాలు బుక్స్ ఉన్నాయో వాటిని గుర్తించి వెంటనే సీజ్ చేయాలని ఆయన అన్నారు తీసుకున్న బుక్స్ కు రసీదు కూడా ఇవ్వకుండా బుక్స్ అమ్ముతూ స్కూలు ఫీజు కంటే బుక్స్ ఫీజు ఎక్కువ ఉన్నట్లు ఆయన అన్నారు దీనికి ఇకనైనా విద్యాశాఖ యంత్రాంగం గుర్తించి అమ్ముతున్న స్కూల్ లపై చర్యలు తీసుకొని అమ్ముతున్న పాఠశాలల గదిని సీజ్ చేయాలని ఆయన విద్యాశాఖ అధికారులకు డిమాండ్ చేశారు లేని పక్షంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామన్నారు.

## మృతురాలి కుటుంబానికి అండగా చక్రధర్ గౌడ్



**- తక్షణ సాయంగా రూ.10వేల ఆర్థిక సహాయం**

నంగునూరు, జూన్ 22 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన కల్లూరి గాలవ్వ శనివారం అనారోగ్యంతో మృతి చెందింది. గాలవ్వ కుటుంబ సభ్యుల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని గాలవ్వ చనిపోయిన విషయాన్ని నంగునూరుకు చెందిన గోనెపల్లి శివప్రసాద్ ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ నాయకుడు గాదగోని చక్రధర్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన చక్రధర్ గౌడ్ గారు తక్షణ సహాయంగా రూ.10 వేల ఆర్థిక సహాయం ప్రకటించి, డబ్బులను పంపించారు. ఈ డబ్బులను ఆదివారం గాలవ్వ కుటుంబ సభ్యులకు గోనెపల్లి శివప్రసాద్ అందించారు. ఈ సందర్భంగా చక్రధర్ గౌడ్ గాలవ్వ కుటుంబ సభ్యులను ఫోన్ లో పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కుటుంబానికి అండగా ఉండి ఆదుకుంటానని హామీ భరోసా ఇచ్చారు. ధైర్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, రాజు, నవీన్, రాజు, కిషన్, గాలవ్వ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత సంకల్ప సభాలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ హంస కృష్ణ గౌడ్





**- దేశ ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసే నాయకుడు ప్రధాని మోడీ**

మేడ్చల్ జూన్ 22 (తెలంగాణ పత్రిక):- 11 సంవత్సరాల మోదీ పాలన పండుగను, ఎంపీ ఈటెల రాజేందర్ సంవత్సరం పాలనలో జరిగిన అభివృద్ధిని తెలియజేయడానికి నిర్వహించిన వికసిత్ భారత సంకల్ప సభా కార్యక్రమంలో పాల్గొన సముద్రాల హంస కృష్ణ గౌడ్ మాజీ కౌన్సిలర్. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంత్యోదయ స్ఫూర్తితో గడిచిన 11 ఏండ్లుగా కేంద్ర ప్రభుత్వం ప్రతి విధానం పెట్టిన ప్రతి పెట్టుబడి సాధించిన ప్రతి నవీకరణ వెనుక అంత్యోదయ స్ఫూర్తి ఉందని దేశమంతటినీ అనుసంధానించే మౌలిక వసతుల నిర్మాణం సమ్మిళిత అభివృద్ధి సాధన ఉపాధి కల్పనకు పరిశ్రమల ప్రోత్సాహం పౌరులకు సాధికారత కల్పించడానికి వీలుగా శాసనాలను సరళీకృతం చేయడం. గడిచిన 11 నెలలు నరేంద్ర మోదీ ప్రభుత్వం భారీ పెట్టుబడులను పెట్టిందని 59,000 కిలోమీటర్ల రహదారుల నిర్మాణం చేపట్టింది 38,000 కిలోమీటర్ల రైల్వే రహదారుల నిర్మాణం చేపట్టడం అలాగే డిజిటల్ రంగంలో 60 కోట్ల యూపీ ఐ లావాదేవీలను కొనసాగించి సమ్మిళిత అభివృద్ధి కొరకు హార్ఘర్ జల్ పథకం ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య బీమా పీఎం కిసాన్ పథకం ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి విజయవంతంగా పూర్తి చేసిందన్నారు. బ్యాంకు మెట్లు ఎప్పుడు ఎక్కలేని ప్రజలకు 53 కోట్ల మందికి జన్ ధన్ ఖాతాలను తెరిపించిన ఘనత మోదీ ప్రభుత్వందని అన్నారు. అదే బాటలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఇటల రాజేందర్ కూడా సంవత్సర కాలం పాటు తన పాలను పూర్తిచేసుకుని పిలిస్తే పలికే నాయకుడిగా పేద ప్రజల పక్షాన హైడ్రా విషయంలో తోడుగా ఉండడం అనేక రైల్వే బ్రిడ్జి నిర్మాణాలకు వేగవంతం చేసే విధంగా రైల్వే స్టేషన్లను పునరుద్ధరణకు వేలకోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు పనులు కేటాయించినందుకు కృషి చేసిన నాయకుడు ఈటల రాజేందర్ అని అన్నారు. ఈ రకంగా బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో లేకపోయినా కేంద్ర ప్రభుత్వ పథకాలు పుష్కలంగా తెలంగాణ ప్రజలకు అందుతున్నటువంటి విషయాన్ని చర్చించడానికి బోయిన్ పల్లి లోని పీరియడ్ గార్డెన్ లో నిర్వహించిన విజయసంకల్ప సభలో పాల్గొనడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సముద్రాల కృష్ణ గౌడ్ మున్సిపాలిటీ కౌన్సిలర్ మాజీ హంస కృష్ణ, రజిత వెంకటేష్, రేఖ, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## బీఆర్టీ ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షునిగా సిద్ధేశ్వర్ గౌడ్



నంగునూరు, జూన్ 22 (తెలంగాణ పత్రిక):భారత రాష్ట్ర ట్రేడ్ ఆటో యూనియన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులుగా నంగునూరు మండలం అక్కెనపల్లి గ్రామానికి చెందిన గోనెపల్లి సిద్దేశ్వర్ గౌడ్ నియమితులయ్యారు. మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు ఆదేశాల మేరకు సిద్దిపేట జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షునిగా గోనెపల్లి సిద్దేశ్వర గౌడ్ నియామకాన్ని రాష్ట్ర ఆటో యూనియన్ అధ్యక్షుడు వేముల మారయ్య ప్రకటించారు. దీంతో గోనెపల్లి సిద్దేశ్వర గౌడ్ మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావును ఆదివారం కోకాపేటలో మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా సిద్దేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ ఆటో కార్మికుల కోసం వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. తన మీద నమ్మకంతో సిద్దిపేట జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షులుగా నియమించిన హరీశ్ రావుకు, రాష్ట్ర ఆటో యూనియన్ అధ్యక్షులు వేముల మారయ్యకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్టీయూ రాష్ట్ర కార్యదర్శి మహేశ్, స్కూల్ వ్యాన్ డ్రైవ్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాయికుమార్, నాయకులు రామానుజం, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# సిరిపురం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి వెంటనే అరెస్టు చేయాలి

**- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పూల రవీందర్.**





కొత్తగూడెం ఆర్ సి జూన్ 22 (తెలంగాణ పత్రిక ) కొత్తగూడెం:- ఖమ్మం జిల్లా, వైరా మండలంలోని,సిరిపురం గ్రామంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను ఎంతటి వారినైనా పోలీసు వారు ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసి అంబేద్కర్ద్రోహులను వ్యతిరేకించే దుండగులను వెంటనే గుర్తించి అరెస్టు చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం లో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పూల.రవీందర్ పోలీస్ వారిని డిమాండ్ చేయడం జరిగింది. ఈ విషయంపై జిల్లా జనరల్ సెక్రటరీ అల్లాడి.పాలరాజ్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా ఎస్పీ గారు ఈ విషయంపై స్పందించి పోలీసు వారిని అప్రమత్తం చేసి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను వెంటనే గుర్తించి దేశద్రోహం కేసు నమోదు చేసి వారిని కఠినంగా శిక్షించాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు సిద్ధపడతామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాలమహానాడు తరపున హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట ఇన్చార్జి చల్లపల్లయ్య పినపాక ఇన్చార్జి పిల్లి రవివర్మ తదితర మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సీతారామచంద్రుల కల్యాణ మహోత్సవం



**- కళ్యాణ మహోత్సవంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే మల్లారెడ్డి**

మేడ్చల్ జూన్ 22 (మరో కిరణలు):-ఎల్లంపేట్ మున్సిపాలిటీ పరిధిలోని రాజబొల్లారం గ్రామంలో ఆదివారం శ్రీ సీతారామచంద్రుల ఆలయ 4వ వార్షికోత్సవం సందర్భంగా సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామ పెద్దలు బాలగిరి రాజయ్య, సావిత్రమ్మ దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవాన్ని తిలకించిన భక్తులు భక్తి పారవశ్యంతో సీతారామ నామస్మరణతో దేవాలయ ప్రాంగణం మారు మోగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పాల్గొని సీతారామచంద్రులను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ భాస్కర్ యాదవ్, వైస్ ఎంపీపీ గోపని వెంకటేష్, నాయకులు రాజు మల్లారెడ్డి, హరత్ రెడ్డి, రఘుపతి రెడ్డి, గ్రామ ప్రజలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# దండోరా జెండా అణగారిన వర్గాలకు అండ...

**- ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ వేడుకలను ఘనంగా చేయాలి**

**- ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జి మందకుమార్ మాదిగ**





గజ్వేల్ ప్రతినిధి, జూన్ 22,(తెలంగాణ పత్రిక ):దండోరా జెండా అణగారిన వర్గాలకు అండ అని ఎమ్మార్పీఎస్ సిద్దిపేట జిల్లా ఇంచార్జి మంద కుమార్ మాదిగ అన్నారు. ఆదివారం గజ్వేల్ నియోజకవర్గం కుకునూరుపల్లి మండలం మెదినీపూర్ గ్రామంలో దండోరా జెండా గద్దె భూమి పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 78 యేండ్ల స్వతంత్ర భారతదేశంలో 30 ఏళ్లుగా సజీవంగా నిలబడి లక్ష్యాన్ని ముద్దాడిన ఏకైక సామాజిక ఉద్యమం ఎమ్మార్పీఎస్ మాత్రమేనని, ఈ ముప్పై ఏళ్ల కాలంలో దండోరా జెండా సమస్త పీడిత, అణగారిన వర్గాలకు అండగా నిలిచిందన్నారు. అనంతరం నిర్వహించిన ఎమ్మార్పీఎస్ గ్రామ సదస్సులో వారు మాట్లాడుతూ " ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఆవిర్భవించిన తరువాత, మంద కృష్ణ తన పేరు పక్కన మాదిగ అని చేర్చుకున్న తరువాత మాదిగ సమాజానికి ధైర్యం కలిగిందని, ఆ ధైర్యంతోనే మాదిగలంతా తమ పేరు పక్కన కులం పేరు చేర్చుకొని ఆత్మగౌరవాన్ని చాటుకున్నారన్నారు. రాజ్యాంగం లో పొందుపరిచిన ఎస్సీ రిజర్వేషన్లు జనాభా ప్రాతిపదికన అందకపోవడం వలన మాదిగలు అన్ని రంగాల్లో వెనుకబడిపోయారన్నారు.కనుక జనాభా ప్రాతిపదికన ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరించాలని మందకృష్ణ మాదిగ నేతృత్వంలో 30 ఏళ్ల రాజీ లేని పోరాటం సాగించిందన్నారు. ఆ పోరాట ఫలితంగానే నేడు తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణ చట్టం అమల్లోకి వచ్చిందని దాని ద్వారా మాదిగలకు 9% రిజర్వేషన్లు దక్కాయని, ఎన్నో త్యాగాల ద్వారా సాధించుకున్న రిజర్వేషన్ ఫలాలు మాదిగ విద్యార్థులు నిరుద్యోగులు పుంజుకొని అన్ని రంగాలలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎస్సి వర్గీకరణతో పాటు ఆరోగ్యశ్రీ, వికలాంగులు, వృద్ధులు, వితంతువుల ఒంటరి మహిళల పెన్షన్లు, తెలంగాణ అమరుల కుటుంబాలకు ఉద్యోగాలు మహిళల పెన్షన్లు కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టు తదితర అంశాల్లో ఎంఆర్పిఎస్ విజయం సాధించిందన్నారు. దండోరా జెండా సమస్త అణగారిన వర్గాలకు అదగా ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో జులై 7న ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా చేసుకోవాలన్నారు. ప్రతి గ్రామంలో దండోరా జెండా ఆవిష్కరణలు చేయాలన్నారు. ప్రతి గ్రామంలో సభలు జరిపి ఉద్యమానికి తోడుగా ఉన్న అన్ని కులాల పెద్దలను సత్కరించాలన్నారు. అనంతరం కుకునూరుపల్లి మండల కేంద్రంలో గల ఎమ్మార్పీస్ గద్దెను మండల ఎమ్మార్పీస్ అధ్యక్షులు కిషన్ తో కలిసి పరిశీలించారు. కుకునూరుపల్లి ఎమ్మార్పీస్ కమిటీ ఆధ్వర్యంలో ఆయనకు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా ఎమ్మార్పీస్ ప్రధాన కార్యదర్శి ముక్కపల్లి రాజు మాదిగ, కుకునూరుపల్లి మండల అధ్యక్షులు కిషన్ మాదిగ, ఉపాధ్యక్షులు బూరుగు రాజు, బందారి మల్లేశం, మండల కార్యదర్శి బూరుగు కనకయ్య, మల్కి సంపత్, గ్రామ కమిటీ అధ్యక్షులు నాగరాజు, బూరుగు కనకయ్య, బందారి మల్లేశం, మధు, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం...

**- గోగుల రాణా ప్రతాప్ రెడ్డి.**



నల్లబెల్లి జూన్ 22 తెలంగాణ పత్రిక గ్రామాల అభివృద్ధి భారతీయ జనతా పార్టీ తోనే సాధ్యమని గ్రహించి పార్టీలో పెద్ద ఎత్తున చేరుతున్నారని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు.బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ అధ్యక్షతన మండల పార్టీ ఉపాధ్యక్షులు సింగిరెడ్డి యాదగిరి ఆధ్వర్యంలో నల్లబెల్లి మండలం ఆసరవెల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్%ం%కాంగ్రెస్ పార్టీల నాయకులు 40మంది బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ...బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీల మోసపూరిత హామీలపై విసుగు చెంది రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీ మాత్రమే ప్రత్యాయమని గ్రహించి పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారన్నారు. గతంలో ప్రభుత్వంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ, ప్రస్తుతం ఉన్న ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అమలు కానీ హామీలు ఇచ్చి మోసం చేస్తున్నా రెండు పార్టీలకు రాబోయే స్థానిక ఎన్నికల్లో బుద్ది చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి ఈర్ల నాగరాజు ,జిల్లా నాయకులు బచ్చు వెంకటేశ్వర్ రావు , పెరుమాండ్ల కోటి ,వల్లే పార్వతలు ,మండల కార్యదర్శి మర్రి నాగరాజు , సీనియర్ నాయకులు నాగిరెడ్డి రాజిరెడ్డి , యువమోర్చ నాయకులు తిమ్మాపురం శివ , దికొండ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట మెదక్ జిల్లాలకు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ రాక




**- డిబిఎఫ్ జాతీయకార్యదర్శి పి.శంకర్.**

దుబ్బాక, జూన్22(తెలంగాణ పత్రిక):నెల 24న సిద్దిపేట జిల్లాలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ పర్యటిస్తున్నదని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు భీమ్ శేఖర్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 24 న ఉదయం 10.30 గంటలకు సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అట్రాసిటీ, ఎస్సీ, ఎస్టీల సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించ నున్నందున బాధితులు తమ సమస్యలపై పిర్యాదులు చేయాలన్నారు.జిల్లాలోని అట్రాసిటీ కేసులు, ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారంకు కమిషన్ ను సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విన్నవించారు.

## తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం ఐడి కార్డుల పంపిణీ



మందమర్రి టౌన్ జూన్ 22 (తెలంగాణ పత్రికమంచిర్యాల జిల్లా చెన్నూర్ నియోజక వర్గం మందమర్రిలో జనసైనికులకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జనసేన పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు ఆవుల సాగర్ ఆధ్వర్యంలో సభ్యత్వ పత్రం మరియు ఐడి కార్డులు పంపిణీ చేయడం జరిగింది. ఆవుల సాగర్ మాట్లాడుతూ క్రియాశిలక సభ్యులకు 5లక్షల ప్రమాదభీమా, హాస్పిటల్ ఖర్చు లకు 50వేల వరకు ఆర్థిక సహాయం.కేవలం 500రూపాయలకే 5లక్షల ప్రమాదభీమా ఇవ్వడం అనేది దేశంలో ఏ రాజకీయా పార్టీ లో లేని విధంగా పార్టీ కార్యకర్త కోసం ఆలోచించడం పవన్ కళ్యాణ్ గొప్పతనం అని కొనియాడారు.అదే విధంగా జనసైనికులు పార్టీ కోసం ఎల్లప్పుడూ కృషి చేయాలని అని తెలిపారు. రానున్న గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీలో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు మేకల పవన్ కళ్యాణ్, రోడ్డ శేఖర్, ఆర్చనపెల్లి చరణ్, ఆవుల శ్రావణ్, యాదగిరి ప్రసాద్,ఈశ్వర్, కళ్యాణ్,అజయ్, కిరణ్, గంగారం, శ్రీకాంత్, లక్షణ్, వేల్పుల ప్రవీణ్, వోట్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి గుంతల్లో పడ్డ వృద్ధుడు మృతి



గంగాధర మండలం (తెలంగాణ పత్రిక జూన్ 22) గంగాధర మండలం గర్షకుర్తి గ్రామంలో చిగురుమామిడి గ్రామానికి చెందిన చెరుకు వెంకటయ్య వయసు (71) దుర్గమ్మ పూజా నిర్వహించడానికి వచ్చి పూజ కార్యక్రమం పూర్తిచేసుకుని తిరిగి తన ఇంటికి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న క్రమంలో గర్షకుర్తి పెట్రోల్ బంకు సమీపంలో రోడ్డుపై అదుపుతప్పి కొత్తగా నిర్మిస్తున్న ఇంటి పిల్లర్ గుంతలో పడి తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. దీనిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు గంగాధర ఎస్సై బీ వంశీకృష్ణ తెలిపారు.

## అమ్మకు ఆషాడ బోనాలు

బోథ్, జూన్ 22,తెలంగాణ పత్రిక బోథ్ పట్టణంలో ఈ సంవత్సరం నుండి ఆషాడ బోనాల పండుగను ఘనంగా నిర్వహించాలని కొట్టాల పోచమ్మ ఆలయ కమిటీ అధ్యక్షుడు రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో తీర్మానం చేశారు.బోథ్ పట్టణంలో ఆషాఢ మాసం మూడవ ఆదివారం అనగా 13/07/2025 రోజున బోథ్ పట్టణ వాసులు అందరూ కలిసి కట్టుగా నిర్ణయం తీసుకున్నారు. బోథ్ పట్టణ వాసులు ఈ ఆషాడ బోనాల పండుగ రోజున మన తెలుగింటి ఆడపడుచులు బోనాలు ఎత్తుకొని వచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి బోనం సమర్పించ వలసింది.

# మల్కాజ్గిరి ఎంపీ అయినందుకు గర్వ పడుతున్న ఈటల రాజేందర్...








**- ప్రజల కే నా జీవితం అంకితం**

**- మల్కాజ్గిరి అభివృద్ధికి ఈటల రాజందర్ ఎంతో కృషి చేశారు: రాష్ట్ర ఇన్‌చార్జ్ సునీల్ బన్సాల్**

**- గత 11 ఏండ్లలో బీజేపీ ప్రభుత్వంపై ఒక్క అవినీతి వార్త రాలేదు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**

**- మోదీ పాలనకు 11 ఏళ్లు అభివృద్ధికి కొత్త నిర్వచనం ఈటల రాజేందర్**

**- మల్కాజిగిరిఎంపీగా ఏడాది కాలంలో సాధించిన విజయాల పై సంకల్ప సభ..**

సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూన్22 తెలంగాణ పత్రిక : ప్రజాపాలనకు1 సవత్సరం,జీవితం ప్రజలకు అంకితం అన్ని ఈటల రాజేందర్ అన్నారు.సిక్ విలేజ్ రోడ్ లోని ఇంపీరియల్, జ్యువెల్ గార్డెన్స్ లో మోదీ 11 ఏళ్ల పాలనపైన, మల్కాజిగిరి ఎంపీగా ఈటల రాజేందర్ వికసిత భారత్ అమృతకాలం సేవ,సుశాసన్,గరీబ్ కళ్యాణ,సుపరిపాలన,పేదల సంక్షేమానికి ఏడాది పాలనపై ఎగ్జిబిషన్,సంకల్ప సభకు ముఖ్య అతిథులుగా హాజరైన భాజపా రాష్ట్ర అధ్యక్షుడు,కేంద్ర బొగ్గు,గనుల శాఖమంత్రి జి కిషన్ రెడ్డి,కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్,బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు,ఎంపీ డికె అరుణ,బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు,బిజెపి పార్లమెంటరీ బోర్డుసభ్యుడు,ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్,బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, బిజెపి రాష్ట్ర ఇన్‌చార్జ్ సునీల్ బన్సాల్,మాజీ గవర్నర్ సి.హెచ్ విద్యాసాగర్ రావు,బిజెపి శాసనసభాపక్ష నాయకుడు అల్లెటి మహేశ్వర్ రెడ్డి,బిజెపి శాసన మండలి నాయకుడు ఎవిఎన్ రెడ్డి,ఎంపీలు,ఎమ్మెల్యేలు,మాజీ ఎమ్మెల్యేలు,మాజీ ఎమ్మెల్సీలు,మాజీ మంత్రి విజయ్ రామరావు,ప్రేమ్ చంద్రారెడ్డి, డాక్టర్ ప్రకాష్ రెడ్డి,పార్టీ నాయకులు హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు,మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో ఈటల అధ్యక్షత నిర్వహించారు..ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు అంటే ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారం కృషి చేసేవారు.. ప్రధాని మోదీ ఎప్పుడూ ఇదే మాట చెబుతుంటారు.దేశవ్యాప్తంగా11 ఏండ్లలో ప్రధాని మోదీ నాయకత్వంలో జరిగిన అభివృద్ధి నేడు ప్రజల ముందు కనిపిస్తున్నది.ఏ పత్రికలో గానీ.ఏటీవీ చానల్ లోగానీ గత 11 ఏండ్లలో బీజేపీ ప్రభుత్వానికి సంబంధించి ఒక్క అవినీతి వార్త రాలేదంటే.మోదీ పారదర్శక పాలనను అర్థం చేసుకోవచ్చు,మోదీ ప్రభుత్వం ఒక్క రూపాయ కూడా దుర్వినియోగం చేయలేదు.తెలంగాణలో కొత్తగా 33 జిల్లాలు అయితే చాలా తక్కువ సమయంలో 32 జిల్లాల్లో రోడ్లను జాతీయ రోడ్లకు అనుసంధానం చేసిన ఘనత ప్రధాని మోదీది.ఆరు గ్యారంటీలను నమ్మి ప్రజలు కాంగ్రెస్ కు ఓటు వేస్తే.. గడిచిన ఏడాదిన్నరలో ప్రజల నమ్మకాన్ని ఎలా వమ్ము చేసిందో చూస్తున్నాం.తెలంగాణ కోసం ఆత్మబలిదానం చేసుకున్న అమరుల ఆత్మలు శాంతించాలంటే.. ప్రధాని మోదీ నేతృత్వంలో బీజేపీతోనే సాధ్యం.వచ్చే శాసనసభలో ఎప్పుడు జరిగినా మోదీ నాయకత్వంలో తెలంగాణలో కాషాయజెండా ఎగురడం ఖాయం.తెలంగాణకు ఏకైక రక్ష బీజేపీ. మోదీ నాయకత్వంలో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రతి కార్యకర్త,నాయకుడు పనిచేయాలి.ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా ఎంపీగా నిరంతరం ప్రజల కోసం అహర్నిశలు పనిచేస్తున్న ఈటల రాజేందర్ ని తెలంగాణ బీజేపీ తరపున మనస్ఫూర్తిగా అభినంది స్తున్నాను.ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మా జిల్లా అధ్యక్షులు,నాయకులు నర్మద,దీపిక కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు, బీజేపీ అధ్యక్షులు అందరికీ పేరు పేరునా ధన్యవాదాలు.శ్యామ ప్రసాద్ ముఖర్జీ దగ్గర నుండి మోదీ వరకు సాధించిన విజయాలన్నీ ఎక్సిబిషన్ లో పెట్టం.ఆపరేషన్ సింధూర్ తో మన సత్తాచాటారు.కాంగ్రెస్ స్కాముల మయం. సొంత మంత్రులు జైలుకెళ్లిన నికృష్ఠ మైన పాలనవారిది అన్ని అన్నారు.బలిదానాల ఫలితం తెలంగాణ,రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని ఖతం పట్టించారు.. బీజేపీ ప్రాజెక్టులకు వ్యతిరేకం కాదు. ఆ పేరుతో అవినీతికి వ్యతిరేకం.కేసీఆర్ అహంకారంతో మోదీ ఏం ముఖం పెట్టుకొని వస్తావని ప్రశ్నించారు.భారత్ విశ్వగురు స్థానానికి ఎదిగింది.జమ్ములో ఒకే దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వ్యక్తి శ్యామా ప్రసాద్ ముఖర్జీ.ఆయన ఆశయాన్ని సాధించింది మోదీ.నేను ఇక్కడ ఎంపీ అయినందుకు గర్వ పడుతున్న అన్ని ఈటల రాజేందర్ అన్నారు.సరూర్ నగర్ కార్పొరేటర్ చెప్పింది.మీ వాళ్ల మా లెటర్ ప్యాడ్ మీద రెండున్నర కోట్లు నిధులు వచ్చాయని చెప్పడం నాకుసంతోషాన్ని ఇచ్చింది.రాజకీయాలు శాశ్వతం కాదు,మానవ సంబంధాలు శాశ్వతం,ప్రజల అభివృద్ధి శాశ్వతం అన్నారు..గ్రామాలలో ఇచ్చే ప్రతి రూపాయి కేంద్రం ఇచ్చేదే.స్మార్ట్ సిటీ,అమృత్ నగరాలు ఎవరు తెచ్చారు బాబు.రోడ్లు అన్నీ కేంద్రమేనిర్మిస్తుంది,కళ్ళులేని కబోదులు వారు.చివరగా మరోసారి బీజేపీ ప్రాజెక్ట్స్ కి వ్యతిరేకం కాదు,అవినీతికి వ్యతిరేకం. జిహెచ్ఎంసి ఎన్నికల్లో మల్కాజిగిరి గడ్డమీద బీజేపీ జెండా ఎగురుతుంది అన్ని ఈటల రాజేందర్ తెలియజేశారు. ఈ సందర్భంగా మోదీ పాలనకు 11 ఏళ్లు, ఈటల రాజందర్ 1 సంవత్సరం పాలన పూర్త సందర్భంగా శ్రీరామ క్యాటరింగ్ అధినేత, బిజెపి నాయకుడు ఎన్. నాగభూషణ్ రెడ్డి 12 కేజీలు లడ్డు ఈటెల రాజేందర్ అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి రాజేశ్వరరావు, మాధవరం కాంతారావు, రాయల్ కుమార్, పిట్ల నగేష్ ముదిరాజ్, ఏనుగుల తిరుపతి,విజయ్ రామరాజ్, ఎన్.నాగ భూషణ్ రెడ్డి,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**- డిమాండ్ల సాధన కోసం చలో హైదరాబాద్**

**- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్**


నంగునూరు, జూన్ 22 (తెలంగాణ పత్రిక):గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించి వారికి గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని సీఐటీయూ సిద్దిపేట జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మికుల సమావేశం ఆదివారం నంగునూరు మండల కేంద్రంలో జరిగింది. గ్రామ పంచాయతీ కార్మికుల మండల శాఖ అధ్యక్షుడు దేవులపల్లి రాజమౌళి అధ్యక్షతన జరిగిన సమావేశానికి చొప్పరి రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల రెండు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని కోరారు. జీవో నెంబరు 51ని సవరించి మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. భీమా సౌకర్యాలను రూ.15 లక్షలకు లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధన కోసం చలో పంచాయతీ రాజ్ కమిషనరేట్ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఈ నెల 27 వ తేదీన నిర్వహించే ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు ప్రతినెల గ్రీన్ చానల్ ద్వారా రెగ్యులర్ గా వేతనాలు చెల్లిస్తామని చెప్పి పట్టించుకోవడం లేదని వాపోయారు. నెలల తరబడి వేతన బకాయిలు పెడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఉద్యమాలు చేస్తే ఆరు నెలల వేతనాలు విడుదల చేశారన్నారు. రాష్ట్ర ఖజానా నుండి నేరుగా చెల్లిస్తామని చెప్పి రెండు నెలల వేతనాలు పెండింగ్లో ఉంచి కార్మికులను ఇబ్బందులు పెడుతున్నారని చెప్పారు. గత ప్రభుత్వం జీవో నెంబర్ 51ను సవరించి ద్వారా మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేస్తామని చెప్పి, 18 నెలలు పూర్తి కావస్తున్నప్పటికీ ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడం దారుణం అన్నారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయకపోవడంతో కార్మికులు అనేక ప్రమాదాలకు గురై అంగవైకల్యం చెందుతున్నారని అన్నారు. కొంతమంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయితీ కార్మికుల ప్రాణాలకి భద్రత కరువైందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేసి ఇన్సూరెన్స్ సౌకర్యం 15 లక్షల వరకు అవకాశం కల్పించాలని కోరారు. డిమాండ్ల సాధన కోసం ఈనెల 27వ తేదీన పంచాయితీ రాజ్ కమిషనరేట్ ముట్టడిలో భాగంగా చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి చిట్యాల కనకయ్య, ఉపాధ్యక్షుడు పిల్లి రవీందర్, జీడి కంటి కనకవ్వ, కార్యదర్శి బెల్లం బాలయ్య, గుండ్రాతి కనకయ్య, పిడిశెట్టి సుధాకర్, నీల కళ, బత్తుల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# కోనాపూర్ లో నేలను చూస్తున్న నిఘా నేత్రాలు..

**- అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం**

కామారెడ్డి, జూన్ 22,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)రాజన్న సిరిసిల్ల సిద్దిపేట కామారెడ్డి జిల్లా లా మధ్యలో ఉన్న దోమకొండ మండల కేంద్రానికి కూతవేటు దూరంలో గల కోనాపూర్ గ్రామంలో మహాత్మా గాంధీ సాక్షిగా నిఘా నేత్రాలు నేలని చూస్తూ ఉండడం పై పలు విమర్శలు వినిపిస్తున్నాయి. మూడు జిల్లాల సరిహద్దు ప్రాంతమైన కోనాపూర్ లో ఇలాంటి సంఘటన చోటు చేసుకోవడం విచారకరమని గ్రామ ప్రజలు భావిస్తున్నారు. కామారెడ్డి జిల్లా దోమకొండ మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని కోనాపూర్ గ్రామం లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు దత్తత గ్రామంలో నిఘా నేత్రాలు నేలకొరగడంపై స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు,పోలీసులు తారతమ్యం చూపిస్తున్నారని గ్రామంలో అభివృద్ధి నోచుకోకపోవడం లేదని పలువురు అభిప్రాయపడుతున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా, కామారెడ్డి జిల్లా ,సిద్దిపేట జిల్లాల సరిహద్దు ప్రాంతంగా ఉన్న కోనాపూర్ గ్రామంలో నిఘా వ్యవస్థ నిర్వీర్యం కావడంపై నిఘా నేత్రాలు నేలకొరకడంతో అక్రమ చౌరబాటులు మత్తు పదార్థాలు గంజాయిల సరఫరాకు, అక్రమ ఇసుక రవాణాకు కేంద్ర బిందువుగా ఉన్నట్లు, అధికారులు పోలీసుల అండదండలతో సాగుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చూసి చూడనట్లు వదిలేస్తున్న అధికారుల తీరుపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. నెల కాగానే అక్రమ రవాణా, చేసే వారి వద్ద నుండి మామూలు వస్తే సరి అనుకున్న అధికారుల తీరు మారాలని ప్రజల క్షేమం కోసం కామారెడ్డి జిల్లా ఎస్పీ ఆదేశానుసారం ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ప్రోత్సహిస్తూ ఒక కెమెరా 100 మందికి సమానమని అవగాహన కల్పిస్తున్న అధికార గణం మూడు జిల్లాల సరిహద్దు ప్రాంతమైన కోణాపూర్ లో నిఘా నేత్రాలు నేలకొరిగిన పట్టించుకోకపోవడంపై పోలీసు వ్యవస్థ పనితీరు అధికారుల నిర్లక్ష్య ధోరణి వ్యక్తం అవుతుంది. అక్రమ గంజాయి రవాణా, మత్తు పదార్థాలు, ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాలని అన్ని శాఖల అధికారులు ప్రతి దినం అవగాహన కల్పిస్తున్నప్పటికిని కొందరి అధికారుల పనితీరు వలన పూర్తి శాఖ పూర్తి అధికారుల పై అధికారుల వరకు చెడ్డ పేరు రావడం పట్ల ప్రజల్లో అధికారులపై నమ్మకం కోల్పోతున్నట్లు ప్రజలు అనుకుంటున్నారు. అధికారుల తీరు మార్చుకొని మామూళ్ల మత్తులో జోగకుండా నిఘా వ్యవస్థను పటిష్టం చేసే దిశగా సీసీ కెమెరాలు పునరుద్ధరణకు చర్యలు తీసుకొని అక్రమ రవాణాను అక్రమ గంజాయి రవాణాను అరికట్టే క్రమంలో ఈ సీసీ కెమెరాలు నేలకొరిగాయని పలువురు భావిస్తున్నారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఉన్నప్పటికిని ప్రముఖ కూడలిలలో చౌరస్తాలలో కెమెరాలు నేలకొరకడం గానీ పని చేయకపోవడంపై అక్రమార్కుల నిఘంటుందని భావిస్తున్నారు. అధికారులు మాత్రం చూచి చూడనట్లు అక్రమార్కులకు అండగా అక్రమ రవాణాకు తమ వంతు సహాయంగా సీసీ కెమెరాలను పట్టించుకో కోకపోవడంపై మేధావులు పెదవి విరుస్తున్నారు.





## వేములకొండలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన ఎమ్మెల్యే సహకారంతో



**- గ్రామ కాంగ్రెస్ నాయకుల సమక్షంలో.**

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జూన్ 22. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వేములకొండ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు కాంగ్రెస్ పార్టీ గ్రామ మండల నాయకులు లబ్ధిదారులతో కలిసి ఆదివారం శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకోవడం పేద ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని అన్నారు, ఇళ్ళు మంజూరు అయిన ప్రతి ఒక్కరు వెంటనే నిర్మాణాలు చేపట్టాలని విడతల వారిగా ప్రభుత్వ నిబంధనల మేరకు ఐదు లక్షల రూపాయలు అందజేస్తుందని అన్నారు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామంలో మొదటి విడతగా 27 ఇళ్ల మంజూరు అయ్యాయని చెప్పారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ 200 యూనిట్ల లోపు ఇండ్లకు ఉచిత కరెంటు గ్యాస్ సబ్సిడీ పేదలకు సన్న బియ్యం పంపిణీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం అనేక పథకాలు అమలు జరుగుతున్నాయని చెప్పారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పులిపలుపుల రాములు గౌడ్ మండల కో– ఆప్షన్ మాజీ మెంబర్ ఎస్.కె రసూల్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎరుపుల వెంకటేశం కార్యదర్శి ఏనుగుల నరసింహ కాడిగళ్ల లింగయ్య కాడిగళ్ల రమేష్ కోయగూర రామ్ మల్లు వడ్డబోని మల్లయ్య వీరమల్ల లక్ష్మణ్ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పగిళ్ల సునీత వడ్ల శంకరమ్మ గుండు సరిత పులిపలుపుల అర్చన తదితరులు పాల్గొన్నారు

## యాస నర్మదమ్మ కుటుంబాన్ని పరామర్శించిన టిఆర్ఎస్ జిల్లా నాయకులు ముద్దసాని కిరణ్ రెడ్డి




తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జూన్ 22 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం మొగిలి పాక గ్రామంలో యాస నర్మదమ్మ గారు అనారోగ్యంతో మరణించారు.వారి పార్థివ దేవానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించిన మొగిలిపాక అభివృద్ధి ప్రదాత ముద్దసాని కిరణ్ రెడ్డి గారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామాశాఖ అధ్యక్షులు భీమనబోయిన భిక్షపతి,మాజీ సర్పంచ్ శంకరయ్య,మాజీ ఉపసర్పంచ్ విష్ణు చారి,జడిగే సత్యరాములు,జక్క శ్రీనివాస్ రెడ్డి బీమనబోయిన మచ్చేందర్ పాల్గొన్నారులి

## ఆలయ అభివృద్ధికి కృషి చేస్తాను టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.



సంగారెడ్డి జూన్ 22 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....టీపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆ నియమితులైన కాంగ్రెస్ సీనియర్ నాయకులు తోపాజి అనంత కిషన్ గుప్తను సంగారెడ్డి పట్టణంలోని మురళీకృష్ణ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. తోపాజి అనంత కిషన్ తో ఉన్న సంబంధాన్ని వారు పంచుకున్నారు. తుపాజీ అనంత కిషన్ మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధికి నా యొక్క కృషి ఉంటుందని టిపిసిసి రాకముందు కూడా నేను ఆలయాలను అభివృద్ధి పథంలో నడిపానని ఆయన తెలిపారు. ఇలాంటి అప్పుడు నాకు మరియు టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన కాంగ్రెస్ పార్టీకి అభినందనలు తెలియజేశారు. ఇలాంటి అప్పుడు నా మీద అనేక పని భారం ఉంటుందని అలాంటప్పుడు నేను ఆలయాల అభివృద్ధికి నా యొక్క కృషి ఎక్కువగా ఉంటుందని ఆయన తెలిపారు. తుపాజి అనంత కిషన్ హామీ ఇచ్చారు అనంత కిషను సత్కరించి శాలువాతో సన్మానించి కృష్ణుని విగ్రహాన్ని బహుకరించారు.

# మాదాపూర్ డివిజన్ బిజెపిలోకి చేరికలు...

**- కాంగ్రెస్ పార్టీ పాలనా వైఫల్యం ,**
**- బి.ఆర్.ఎస్ సంస్థాగతంగా శూన్యం,**
**- బీజేపీ వైపు చూస్తున్న ప్రజానీకం రవి కుమార్ యాదవ్ ,**

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక జూన్ 22,పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి , అందరితో కలిసి పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి.బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్,ఈరోజు మసీద్ బండ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మాదాపూర్ డివిజన్ ,సుభాస్ చంద్ర బోస్ నగర్ ,కృష్ణ కాలనీల నుండి 50 మందికి పై యువకులు మాదాపూర్ కంటేస్టేడ్ కార్పొరేటర్ రాధాకృష్ణ యాదవ్ సమక్షంలో , బీజేవైం నాయకులు రాము యాదవ్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో చేరగా వారికి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేసారు, బి.ఆర్.ఎస్ పార్టీ నీ ప్రజలు పట్టించుకోవట్లేదని, కాంగ్రెస్ పార్టీ



ప్రభుత్వ పాలనా వైఫల్యంతో ప్రజలు నమ్మే పరిస్తితుల్లో లేరని , దేశ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి , దేశ అభ్యున్నతికి తీసుకొచ్చిన సంస్కరణలపై,ప్రపంచ దేశాలతో పోటీపడుతూ దేశ ప్రగతి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న నరేంద్ర మోదీ గారి పై ప్రజలకు అపారమైన నమ్మకం ఏర్పడిందని, తెలంగాణ లో రాబోయేది డబుల్ ఇంజన్ సర్కారేనని స్పష్టం చేసారు, నియోజకవర్గ అభివృద్ధి కోసం అని పార్టీలు మారుతూ వారి స్వయంవృద్ధినీ చూసుకుంటూ ప్రజలను ,ప్రజా సమస్యలను గాలికినవదిలేసిన ఎమ్మెల్యే, కార్పొరేటర్లపై ప్రజలు విరక్తి చెంది ఉన్నారని అన్నారు, భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ,అందరితో కలిసి పనిచేస్తూ, ప్రజా సమస్యలపై పోరాడుతూ, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచిస్తూ , మీకు ఎలాంటి సమస్య ఉన్న మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు, పార్టీలో విక్కీ, స్వామి, గోవర్ధన్ గౌడ్ , వసంత్, మధు,అరుణ్, అరవింద్ ,చందు, కార్తీక్, సాయి, శివ శంకర్, సిద్దు, మోహన్, పార్థు, గణేష్ , నరేష్, శివాజీ, ఈశ్వర్, సోనూ సింగ్, జస్వంత్ , మనీష్, మరియు వారి స్నేహితులు, సన్నిహితులు పార్టీలు చేరగా ,ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ రాఘవేంద్రరావు, గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు వసంత్ యాదవ్, సూర్యవంశీ, వెంకటేష్, మొదలగు వారు పాల్గొన్నారు.

# కేదాసి భాస్కర్ ఆశయాలను కొనసాగిద్దాం...

డోర్నకల్ జూన్ 22(తెలంగాణ పత్రిక) సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ గార్ల,బయ్యారం సబ్ డివిజన్ నాయకులు అమరుడు కేదాసి భాస్కర్ సంతాప సభ ఈరోజు బయ్యారం మండలం చేరువుముందు కొత్తగూడెం గ్రామంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గార్ల,బయ్యారం సబ్ డివిజన్ కార్యదర్శి ఆరెం కోటమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సంతాప సభలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆరెల్లి కృష్ణ పాల్గొని మాట్లాడుతు కేదాసి భాస్కర్ చదువుకుంటున్న రోజుల్లో విద్యార్థుల సమస్యలపై పిడిఎస్యు నాయకత్వం లో జరిగిన ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నాడు. భాస్కర్ ఆర్.ఎం.పి డాక్టరుగా బయ్యారం మండలం ఏజెన్సీ గ్రామాలతో పాటు చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలకు వైద్య సేవలు అందిస్తూనే పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనే వాడు,పార్టీ తనకి ఏ పని చెప్పినా వెనుకాడకుండా చేసేవాడు అన్నారు. పార్టీలో సిద్ధాంత పరంగా వచ్చిన చీలికలో తను నమ్మిన ప్రతిఘటనా పోరాటాల వైపు ధృడంగా నిలబడిన నాయకుడు కేదాసి భాస్కర్, తనపై ప్రభుత్వ పరంగా,రాజకీయ పరంగా ఎన్ని ఒత్తిడులు వచ్చినా అదరకుండా,బెదరకుండా ప్రజలకోసం చివరి వరకు నిలబడిన నాయకుడు. పార్టీలో అంచెలంచెలుగా ఎదిగి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గార్ల, బయ్యారం సబ్ డివిజన్ నాయకులుగా ఎదిగాడు,తను నమ్మిన సిద్ధాంతం కోసం నిజాయితీగా, నిస్వార్ధంగా పనిచేశాడు, ఆర్.ఎం.పి డాక్టరుగా,పార్టీ నాయకుడిగా ప్రజల మన్ననలు పొందిన ప్రజానాయకుడు భాస్కర్ అన్నారు. కేదాసి భాస్కర్ ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లాలని,అప్పుడు మాత్రమే తనకి నిజమయిన నివాళులర్పించిన వారం అవుతామని ఆరెల్లి కృష్ణ అన్నారు. ఇంకా ఈకార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శిలు సనప పొమ్మయ్య, బానోత్ ఊక్లా. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వసంతరావు,గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు అర్జునరావు పాల్గొని మాట్లాడారు. ఇంకా ఈకార్యక్రమంలో పార్టీ, ప్రజాసంఘాల జిల్లా,మండల నాయకులు ఎస్.కె మదార్, రాంసింగ్,



పూనేం చిన్నలింగన్న, చిట్టిబాబు, సూర్ణబాక రాంబాబు, తోగర కొమరయ్య, జవ్వాజి బాలయ్య, వంగూరి వెంకన్న, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బండపల్లి వెంకటేశ్వర్లు, కుక్కమూడి జనార్ధన్, సట్ల యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోతాన్ పల్లి విద్యార్థులకు స్కూల్ బ్యాగులు అందించిన ఎర్రం సిద్ధిరాములు దంపతులు



**- గ్రామంలో పలు సేవలందిస్తున్న ఎర్రం సిద్దిరాములు కుటుంబ సభ్యులు**

వెల్దుర్తిమండల ప్రతినిధి, జూన్, 22 (తెలంగాణ పత్రిక):మాసాయిపేట మండలంలోని పోతాన్ పల్లి జడ్పీహెచ్ఎస్, ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు పోతాన్ పల్లి గ్రామానికి చెందిన ఎర్రం బాల్ రాజయ్య కుమారుడు ఎర్రం సిద్ధిరాములు దంపతులు ఉచితంగా 180 స్కూల్ బ్యాగులను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా సొంత గ్రామంలోని ప్రజలకు సేవలందించడం గొప్పగా భావిస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు



ఉచితంగా బ్యాగులు అందించడంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. పాఠశాలలో ప్రహరీ గోడ, ఉపాధ్యాయుల కొరత సమస్యలు ఉన్నట్లుగా జడ్పీహెచ్ఎస్, ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాగారెడ్డి, నాగరాజు లు సిద్ధిరాములు కుటుంబ సభ్యులకు విన్నవించగా వెంటనే స్పందించి, ప్రహరీ గోడ నిర్మాణాన్ని చేపట్టడానికి ఒప్పుకున్నారు. అనంతరం పాఠశాలలో ఒక విద్యా వాలంటీర్ ను నియమించుకోవాలని, వారికి గౌరవ వేతనాన్ని ప్రతినెలా తానే చెల్లిస్తానని హామీ ఇచ్చారు. ఎర్రం సిద్ధిరాములు, సోదరులు, వారి కుటుంబ సభ్యులు పోతాన్ పల్లి గ్రామంలో కూడా హనుమాన్, పోచమ్మ, మల్లన్న ఆలయాల నూతన నిర్మాణాలు చేపట్టి, పూర్తి చేశారు. ఎర్రం బాల్ రాజయ్య కుమారులు సిద్ధిరాములు, వారి



సోదరులు గ్రామంలో చేస్తున్న సేవలకు గాను గ్రామ ప్రజలు వారి సేవా కార్యక్రమాలను కొనియాడుతూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాగారెడ్డి నాగరాజు, తాజా మాజీ సర్పంచ్ సంతోష సిద్దిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి అశోక్, సొసైటీ డైరెక్టర్ సిద్ధిరాములు, అడవి చైర్మన్ అంజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్ల మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యాయులు విష్ణువర్ధన్, హరికిషన్ రెడ్డి, సత్యానంద్, సింధు రమేష్ తప్పెట్ల, పాఠశాలల చైర్మన్ లు హేమలత, గంగమణి, గ్రామస్తులు గబ్బుల కోటేష్, తదితరులు పాల్గొన్నారు.

# కాచరాజు జయప్రకాష్ జీవితం నేటి యువతకు ఆదర్శం కావాలి

**- అక్షింతల కృష్ణమూర్తి**
**- విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 22 (తెలంగాణ పత్రిక)సాహిత్య,సామాజిక,ఆద్యాత్మిక కార్యకర్త కాచరాజు జయప్రకాష్ జీవితం నేటి యువతకు ఆదర్శం కావాలని విద్యావంతుల వేదిక యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు అక్షింతల కృష్ణమూర్తి అన్నారు.ఆదివారం భువనగిరి లోని కాచరాజు మినీ కాన్ఫరెన్స్ హాల్లో కాచరాజు జయప్రకాష్ రెండవ వర్ధంతి సమావేశం బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు ఆకవరం రమేష్, కార్యదర్శి దానం రామేశ్వర్ రావు ల అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో కృష్ణమూర్తి మాట్లాడుతూ కాచరాజు జయప్రకాష్ ఉపాధ్యాయునిగా,సామాజిక కార్యకర్తగా, వివిధ ప్రజా సంఘాల నాయకునిగా,నిత్యం సభలు, సమావేశాలు, చైతన్య సదస్సులు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యవంతులను చేసేవాడని ఆయన అన్నారు.ఉద్యోగ విరమణ అనంతరం కూడా ఆయన నిత్యం అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించే వాడని ఆయన అన్నారు.కాచరాజు కుటుంబ సభ్యులు కాచరాజు



జయప్రకాష్ పేరుతో ఒక సేవా సంస్థను ఏర్పాటు చేసి సేవాకార్యక్రమాలు నిర్వహించాలని ఆయన కోరారు.ఈ వర్ధంతి సమావేశంలో తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సేవా సమితి అధ్యక్షులు పోచంపల్లి రమణారావు,రాష్ట్ర ఉపాధ్యక్షులు చందుపట్ల విశ్వేశ్వర్ రావు, బి జె పి సీనియర్ నాయకుడు చందుపట్ల వెంకటేశ్వర్ రావు, బి జె పి పట్టణ మాజీ అధ్యక్షులు పాదరాజు ఉమాశంకర్,ప్రముఖ సాహితీవేత్త పాలకుర్తి రాంమూర్తి,సామాజిక



కార్యకర్తలు కొడారి వెంకటేష్, ఎస్కే హమీద్ పాషా,ఎస్.ముత్తి రెడ్డి,ఎన్ వి డి నాగేశ్వరరావు, చకిలం సురేందర్ రావు, చందుపట్ల రామ్మోహన్ రావు, కాచరాజు విజయలక్ష్మి, జ్యోతి, చందుపట్ల రజని, కాచరాజు మేనల్లుడు శ్రీకాంత్,కాచరాజు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఓదెల ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా పని సుదర్శన్



పెద్దపల్లి ప్రతినిధి జూన్ 22 ( తెలంగాణ పత్రిక ) స్థానిక వివరాలకు వెలితే పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఫణి సుదర్శన్ ను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం సభ్యులు పూల మాలలు,శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా నన్ను ఎన్నుకున్న ప్రెస్ మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. ప్రెస్ క్లబ్ అభివృద్ధి,కి పాత్రికేయుల సమస్యల సాధన కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టు మిత్రులు పాల్గొన్నారు

## జడల రామలింగేశ్వర స్వామి ఆలయం,ఛాయా సోమేశ్వరాలయాన్ని దర్శించుకున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 22 (తెలంగాణ పత్రిక) నల్లగొండ జిల్లా నార్కెట్ పల్లి మండలం చెరువు గట్టు జడల రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో , అదేవిధంగా పానగల్ ఛాయా సోమేశ్వరా ఆలయంలో ఆదివారం ఉదయం లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ప్రత్యేకమైన రుద్రభిషేకం నిర్వహించారు..ఈ సందర్భంగా ప్రజలంతా సుఖ సంతోషాలతో వుండాలని స్వామివారిని కోరుకున్నారు.



# మాదకద్రవ్యాలు ఆరోగ్యానికి హానికరం...

**- కోదాడ టౌన్ ఎస్సై సుదీర్ కుమార్ -**

కోదాడ : జూన్ 22 ( తెలంగాణ పత్రిక ప్రతినిది )మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఆదివారం కోదాడ పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో కోదాడ పట్టణ ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించి బస్టాండ్ ప్రాంగణంలో ఆటో డ్రైవర్లకు మరియు హమాలి కూలీలకు మాదకద్రవ్యాల వల్ల జరిగే అనర్ధాలు, ఆరోగ్యపరమైన సమస్యలు, ఆర్థికపరమైన సమస్యలు, కుటుంబాల చిన్నాభిన్నం పిల్లలపై ప్రభావం మొదలగు అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై సుధీర్ కుమార్ మాట్లాడుతూ రోజువారి కూలీ జీవనం గడుపుతున్న మీరు డ్రగ్స్ మత్తుకు అలవాటు పడితే ఆర్థికంగా నష్టపోయి అనారోగ్యం పాలయ్యి కుటుంబాలు చిన్నాభిన్నం అవుతాయని ఇలాంటి వాటి నుండి దూరంగా ఉండాలని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. కుటుంబ పెద్ద ఆరోగ్యం చినిస్తే ఆ కుటుంబం వీధిపాలవుతుందని తెలిపారు. మాదకద్రవ్యాల నిర్మూలనలను ప్రజల సహకారం పోలీసు వారికి అవసరమని కోరారు. పిల్లల పట్ల దృష్టి పెట్టాలని పిల్లలు, యువత ఏదైనా కొత్త అలవాట్లకు లోనవుతున్నట్లయితే వారిని మందలించాలి అని అవసరమైతే డాక్టర్స్ ను, ఉపాధ్యాయులను, పోలీసు వారిని సంప్రదించి కౌన్సిలింగ్ ఇప్పించాలని కోరారు. మత్తు పదార్థాలను ఉపయోగించడం వల్ల నాడీ వ్యవస్థ మెదడు వ్యవస్థ మనిషి అధీనంలో ఉండవు అన్నారు. మెదడు వత్తిడికి గురై అనారోగ్యం పాలు అవుతారు అన్నారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలు ఎవరైనా ఉపయోగిస్తున్నా ఎవరైనా రవాణా చేస్తున్న ఎవరైనా విక్రయిస్తున్న అలాంటి సమాచారం స్థానిక పోలీసులకు ఇవ్వాలని డ్రగ్స్ నివారణలో పోలీసులతో భాగస్వామ్యం కావాలని కోరారు.



# బడుగు బలహీన వర్గాలకు ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ న్యాయం చేస్తుంది

**- బీఆర్ఎస్ పార్టీ నాయకులు అభివృద్ధిని ఓర్చుకోలేక ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు**

**- కాంగ్రెస్ పార్టీ నాయకులపై మళ్లీ ఇంకోసారి అనుచిత వ్యాఖ్యలు చేస్తే తగిన బుద్ధి చెప్తాం**

**- ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి**



ముస్తాబాద్ ప్రతినిధి జూన్ 22 (తెలంగాణ పత్రిక)రైతు భరోసా నిధులు విడుదల చేయడంతో ముస్తాబాద్ మండల కేంద్రంలోని నామాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల పార్టీ అన్నారు. ఆనాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి నుండి ఈనాటి రేవంత్ రెడ్డి గారి వరకు రైతులకు బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేయాలని లక్ష్యంతోటే కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళుతుంది అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన సంవత్సర కాలంలోనే రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తాము అని మాట ఇచ్చి చేసి చూపించాము అన్నారు. రాష్ట్రంలోని దాదాపు 30 లక్షల వరకు రైతుల యొక్క దాదాపు 25 వేల కోట్ల వరకు రుణాలు మాఫీ అయ్యాయి అన్నారు.అలాగే రైతు భరోసా కింద పంట పెట్టుబడి సహాయం ఇంతక ముందు ప్రభుత్వం ఇచ్చినట్లు గా రాళ్ళ కు గుట్టలకు వెంచర్స్ కి రోడ్లకు కాకుండా పండించే ప్రతి రైతుకు లబ్ధి చేకూర్చాలి అనే ఉద్దేశంతో వ్యవసాయ అధికారులతో మళ్లీ సర్వే చేయించి కేవలం పంట పండించే రైతులకు మాత్రమే రైతు భరోసా నిధులు విడుదల చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు.సన్న వడ్లు పండిస్తే క్వింటాలకు 500 చొప్పున బోనస్ చెల్లించడం ఇలాంటి రైతులకు మేలు చేసే కార్యక్రమాలు ఎన్నో చేపట్టడం గర్వకారణం ఈ ఘనత దేశంలో కేవలం తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీకే దక్కింది అన్నారు.సబ్సిడీలో రైతులకు వ్యవసాయ పనిముట్లు అందించే పథకాన్ని ఆనాడు కాంగ్రెస్ పార్టీ తెస్తే బిఆర్ఎస్ దాన్ని బొంద పెట్టి కేవలం వారి కార్యకర్తలకు లబ్ధి చేకూర్చేలా సబ్సిడీ ట్రాక్టర్లను ఇచ్చింది కానీ ఇప్పుడు మళ్ళీ ఆ పథకాన్ని తీసుకురావాలనే ఆలోచన మొన్న జరిగిన క్యాబినెట్ లో చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఈ విధంగా ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేస్తూ అటు సంక్షేమం ఇటు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ తెలంగాణ రైసింగ్ నెంబర్ 1 విజన్ 2047 తో ముందుకు వెళుతుంటే ఇది ఓర్వలేని బీఆర్ఎస్ నేతలు వారి స్థాయిని మరచి అహంకారంతో ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు అన్నారు. మళ్ళీ ఇంకోసారి కాంగ్రెస్ పార్టీ పైన గాని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన కానీ ఇష్టానుసారంగా మాట్లాడితే నాలుక చీరేస్తాం అని ఘాటుగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి - నర్సింలు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెలుముల రాంరెడ్డి,పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు,మాజీ ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్,నామాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు గన్నె భాను రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు తాడేపు కొమురయ్య,మహిళా మండల అధ్యక్షురాలు అనిత,పోతారం నవీన్ గౌడ్, డాకూరి మహేందర్, దశరథం, రామచంద్ర రెడ్డి,కొట్టూరి నవీన్,బండిపెల్లి నవీన్, శివ గౌడ్, వంశీ గౌడ్, ఆకాష్ గౌడ్, యారపు బాలయ్య, జింక ప్రశాంత్, షబిల్, రాజు, ప్రవీణ్, సీనియర్ నాయకులు ఉచ్చిడి బాల్ రెడ్డి జిల్లా నాయకులు, మండల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎన్ ఎస్ యూ ఐ నాయకులు,మహిళా కార్యకర్తలు,నాయకులు, రైతులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఒకే వైపు రోడ్డుతో వాహనదారులకు గ్రామ ప్రజలకు అవస్థలు

కోదాడ : జూన్ 22 ( తెలంగాణ పత్రిక ప్రతినిది ) కోదాడ మండల పరిధిలోని తొగర్రాయి గ్రామంలో నూతనంగా ఇటీవల సిమెంట్ రోడ్డు నిర్మించారు ఒక వైపు నిర్మించి మరోవైపు వదిలివేయడంతో గ్రామ ప్రజలు స్థానిక వాహనదారులు మరియు స్కూల్ బస్సులు వెళ్లలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామ మాజీ సర్పంచ్ దొంగల లక్ష్మీనారాయణ అన్నారు. ఆదివారం పత్రిక విలేకరులతో మాట్లాడుతూ సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టిన గుత్తేదారులు రోడ్డు ఒకవైపు నిర్మించి మరొకవైపు వదిలివేయడంతో గ్రామ ప్రజలు,వాహనదారులు ,రైతులు, విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. ముఖ్యంగా గ్రామములో చదువుకునే విద్యార్థులు వారి పాఠశాలకు సంబంధించిన బస్సులు రావడం ఇబ్బంది అవటంతో గ్రామములోకి బస్సులు రాక పోవటంతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలిపారు. గ్రామంలోకి పెద్ద వాహనాలు వచ్చినప్పుడు ఎదురెదురుగా వాహనాలు వచ్చినప్పుడు చాలా దూరం వెనకకు



వెళ్ళవలసి వస్తుందని దీనితో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని ముఖ్యంగా పెద్ద వయసు వాహనదారులు ప్రమాదాలకు గురి అవుతున్నారని అన్నారు. రానున్న వర్షాకాల దృష్ట్యా ఆలోచించి త్వరగా మరోవైపు రోడ్డు నిర్మాణ పనులను



కొనసాగించాలని త్వరగతిన వెంటనే సంబంధిత అధికారులు గుత్తేదారులు రోడ్డు రెండవ వైపు రోడ్డు నిర్మాణం చేపట్టి గ్రామ ప్రజలను ఆదుకోవాలని స్థానిక గ్రామ ప్రజల వాహనదారుల పక్షాన పనులు పూర్తి చేయాలని కోరుతున్నాను.

# మావోయిస్టులు కూడ ఈ దేశ పౌరులే వారు ఉగ్రవాదులు కాదు

**- సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెలపల్లి శ్రీనివాసరావు.**

శంషాబాద్ ప్రతినిధి, జూన్ 22, తెలంగాణ పత్రిక. ఆపరేషన్ కగారును తక్షణమే నిలిపివేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని, మావోయిస్టులు కూడా దేశ పౌరులేనని వారు ఉగ్రవాదులు కాదని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెలపల్లి శ్రీనివాసరావు పేర్కొన్నారు.శంషాబాద్ ఎలైట్ హోటల్ కాన్ఫరెన్స్ హాల్లో ఆదివారం నాడు జరిగిన విలేకరుల సమావేశం లో సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్య సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలులతో కలిసి ఆయన మాట్లాడారు.మధ్య భారతంలో మావోయిస్టుల మీద దారుణమైన హింసాకాండ కొనసాగించడం భారీ బలగాలను మొహరించి వారిని హతమార్చాలని కుట్ర కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని అన్నారు. మాదిరిగా చూడకుండా వారు ఒక సైదాంతిక విధానం మీద పోరాటం చేస్తున్న ఉద్యమకారులు లాగా చూడాలని ఆయన అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో గత ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి తప్పిదం కప్పిపుచ్చుకోవడానికి ప్రతిపక్షాల మీద నింద వేయడం సరైనది



కాదని ఆయన అన్నారు.కాలేశ్వరం ప్రాజెక్టు లో జరిగిన అవినీతి కుంభకోణాలపై సమగ్ర విచారణ చేసి శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో కార్పొరేట్ విద్యాసంస్థలు కాన్వెంట్ పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేసి విద్యాసంస్థలను వ్యాపార కేంద్రాలుగా మార్చడం దారుణమైన చర్యా అని ఆయన మండిపడ్డారు. విద్యను అంగట్లో సరుకులాగా మార్చిన ఈ ప్రభుత్వాలు ప్రభుత్వ పాఠశాలలను కళాశాలలను అభివృద్ధి చేయడంలో వెనుకబాటు పడుతున్నాయని ఆయన అన్నారు.భవిష్యత్తులో ప్రజా సమస్యల మీద ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

# శతాబ్ది ఉత్సవాలను వాడవాడల నిర్వహించండి...

**- సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య**

శంషాబాద్ ప్రతినిధి,జూన్ 22, తెలంగాణ పత్రిక..భారత కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాల శతాబ్ది ఉత్సవాలు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో శంషాబాద్ మండలంలో అన్ని గ్రామాలలో నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు.ఆదివారం నాడు శంషాబాద్ పట్టణంలోని మహిళా మండలి భవన్ లో జరిగిన సిపిఐ శంషాబాద్ మండలం నాలుగోవ మహాసభ లో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈ మహాసభ అన్యపు ప్రభు అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ సిపిఐ 100 సంవత్సరాలు ఈ దేశంలో ప్రజల తరఫున పోరాడుతున్న ఏకైక పార్టీ అని ఆయన అన్నారు ఎన్నో త్యాగాలు ఎన్నో బలిదానాలు ఈ దేశం కోసం తెలుగు నేల కోసం అర్పించిన గొప్ప చరిత్ర కలిగిన పార్టీ కమ్యూనిస్టు పార్టీని ఆయన కొనియాడారుతెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం స్ఫూర్తితో తెలంగాణలో కమ్యూనిస్టు పార్టీ విప్లవ పోరాటాలు నిర్వహిస్తున్నదని రాబోయే కాలంలో ఇండ్ల స్థలాల



కోసం భూ పోరాటాలు నిర్వహిస్తామని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారుఈ మహాసభలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్ యాదగిరి మండల కార్యదర్శి నర్రగిరి జిలక రాజు నరేష్ నాయక్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.నూతన కమిటీ ఎన్నికసిపిఐ శంషాబాద్ మండల నూతన కమిటీ 15 మందితో ఏర్పడింది మండల కార్యదర్శిగా నర్రగిరి సహాయ కార్యదర్శిగా అన్యపు ప్రభు ను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నిక అయిందని తెలిపారు.

# మెదక్ జిల్లా నర్సాపూర్ లో దారుణం



నర్సాపూర్ ప్రతినిధి జూన్:22( తెలంగాణ దినపత్రిక )మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం కొండాపూర్ అటవీ ప్రాంతంలో నాలుగు నెలల పసి బాలున్ని గుర్తు తెలియని వ్యక్తులు వదిలి వెళ్లగా..సమాచారం అందుకున్న పోలీసులు బాలుడిని నర్సాపూర్ ఏరియా ఆసుపత్రికి తరలించి వైద్యం చేయిస్తున్నరు.వివరాల్లోకి వెళితే హైదరాబాద్ మెదక్ జాతీయ రహదారి కొండాపూర్ అటవీ ప్రాంతంలో వాహనదారులు ఒకరు మూత్ర విసర్జనకు కారు ఆపుకోగా బాలుడి ఏడుపు శబ్దం వినబడడంతో 100 డయల్ కి కాల్ చేసారు. సమాచారం అందుకున్న ఎస్సై లింగం తన సిబ్బందితో కలిసి అటవీ ప్రాంతం చెట్ల పొదల్లో నాలుగు నెలల పసి బాలుడు ఉన్నట్లు గుర్తించి నర్సాపూర్ ఏరియా ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. వైద్య పరీక్షల అనంతరం బాలుడు ఆరోగ్యంగానే ఉన్నాడని వైద్యులు తెలపడంతో బాలుని సంరక్షణ కేంద్రానికి తరలిస్తామంటూ పోలీసులు తెలిపారు.బాలుడిని ఎవరు వదేసారో దర్యాప్తు చేపడతామంటూ తెలిపారు ఎస్సై లింగం, జగన్ లు.

# 25 వ వివాహ వార్షికోత్సవ సందర్భంగా. శుభాకాంక్షలు తెలియజేసిన...

**- దళిత ఫోరం నాయకులు. బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు. కురుమేళ్ల శంకర్**



కొత్తగూడెం ఆర్ సి జూన్ 22 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. లక్ష్మీదేవి పల్లి మండల కేంద్రంలోని. శేషగిరి నగర్ గ్రామపంచాయతీ నందు. మా మిత్రుడు మా శ్రేయోభిలాషి. కొప్పుల రమేష్ %ఛ% సునీత 25 వ సంవత్సర వివాహ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని. ఆశీర్వదించిన. దళిత నాయకులు బహుజన సమాజం పార్టీ జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం అధ్యక్షులు కురుమల శంకర్ ఆధ్వర్యంలో. యొక్క కార్యక్రమం హాజరై మాట్లాడుతూ. నిత్యం ప్రజల మధ్య ఉంటూ. ప్రజా ప్రభుత్వానికి ఇది వారధిగా ఉంటూ. పత్రిక రంగంలో. తనకంటూ ముద్ర వేసుకొని. ఎన్నో ఉద్యమాలు ఎన్నో పోరాటాలు చేసి తెలంగాణ ఉద్యమంలో తనకంటూ ముద్ర వేసుకొని. ఏకైక వ్యక్తి మన కొప్పుల రమేష్ అని ఆయన కొనియాడారు. ఈ యొక్క కార్యక్రమంలో. దళిత బహుజన నాయకులు. చదల వాడ సూరి మాదిగ. మోదుగు జోగారావు మాదిగ. వేల్పుల భాస్కర్ మాదిగ. బీసీ సంఘం నాయకులు. భూపతి అశోక్. బహుజన సమాజ్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు కురుమేళ్ల శంకర్. జర్నలిస్టు మురళి. కాకి ప్రసాద్. పాల్గొన్న. దాసరి సాంబ. మాగం నరేష్ యాదవ్. తదితరులు పాల్గొన్నారు.

# వాంకిడి మార్కెట్ లో యూరియా ల కొరత జిల్లా సిపిఎం కార్యదర్శి సభ్యులు దుర్గం దినకర్ ..

వాంకిడి (తెలంగాణ పత్రిక )మండల కేంద్రంలో రైతుల అవసరాలను గమనించి మార్కెట్ లో వ్యాపారస్తులు మరియు అధికారులు కలిసి మార్కెట్లో కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారని రైతులకు యూరియా బస్తా 270 ఉంటే 100 రూపాయలు ఎక్కువగా తీసుకొని రైతులకు అధిక ధరలకు అమ్ముతున్నారని, దీని పై అధికారులు దృష్టి సారించి, రైతులకు యూరియాను అందుబాటులో ఉంచాలని అదే విధంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించిన ధరలకే యూరియా బస్తాలను అమ్మాలని దుర్గం దినకర్ గారు పేర్కొన్నారు...

# ఆపదలో ఆదుకున్న మా సమితి...

లక్సెట్టిపేట్ తెలంగాణ పత్రిక జూన్ 22ఇటిక్యాల కు చెందిన మేడి లక్ష్మి భర్త లేదు ( చనిపోయాడు) లక్ష్మి గత కొన్ని రోజుల క్రితం ఇంటి పైనుండి ప్రమాదవశాత్తు కిందపడి తలకు బలమైన గాయం అవడంతో మైండ్ మరియు ఇతర ప్రాబ్లమ్స్ తో ఆమె ఉన్నందున మా సమితి దృష్టికి సభ్యులు ఇటిక్యాల వాస్తవ్యులు నరేందుల ప్రభాకర్ గారు తీసుకువచ్చారు ఈరోజు ఆమెకు 6,500 విలువగల నిత్యవసర సరుకులు మరియు మందులు డైపర్లు ఇతర మెడిసిన్సు సమితి అధ్యక్షులు పాటిబండ్ల ప్రసన్న శ్రీరామమూర్తి గారి ఆధ్వర్యంలో జరిగినది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ప్రభాకర్ భీమన్న తిరుపతి వినోద్ శర్మ ప్రసాద్ విజయలక్ష్మి ధనలక్ష్మి రమాదేవి లావణ్య సౌజన్య ప్రమీల మరియు తదితరులు పాల్గొన్నారు



# నర్సంపేటలో ఘరానా మోసం...

**- పెన్షన్ ఇప్పిస్తానని వృద్ధురాలిని మోసం చేసిన వైనం...**



నర్సంపేట జూన్ 22 తెలంగాణ పత్రిక నర్సంపేట మార్కండేయ కాలనీకి చెందిన మాటేటి సరోజన(70) సర్వేశం(75) వృద్ధ దంపతులు అంగడి సెంటర్లో కూరగాయలు కొనేందుకు వెళితే పెన్షన్ ఇప్పిస్తానంటూ గుర్తుతెలియని వ్యక్తి మాయ మాటలు చెప్పి ఫోటో తీయాలంటూ మెడలో మూడు తులాల పుస్తెలతాడును తీయమని చెప్పి, తన చేతిలో పెట్టుకుని పెన్షన్ ఫారమ్స్ జిరాక్స్ తీసుకొని రమ్మని చెప్పి పరారయ్యాడు. దీంతో మోసాన్ని గ్రహించిన వృద్ధ దంపతులు లబోదిబోమని పోలీస్ స్టేషన్ ని ఆశ్రయించారు.

# మేజర్ గ్రామపంచాయతీ సెక్రెటరీ కి మెమోరండం ఇవ్వాలి

**- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంప రాంబాబు**



వెంకటాపురం( తెలంగాణ పత్రిక) జూన్ 22బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పిలుపుమేరకు మరియు జిల్లా పార్టీ సీనియర్ నాయకులు గొడవర్తి నరసింహమూర్తి ఆదేశాల మేరకు తేదీ 23: 06.2025. సోమవారం రోజున ఉదయం 10 గంటలకు మేజర్ గ్రామపంచాయతీ సెక్రటరీ కి మెమోరండం సమర్పించుటకు కొరకు ములుగు జిల్లా వెంకటపురం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మాజీ ప్రజాప్రతినిధులు మహిళా సంఘాల ప్రతినిధులు తప్పక పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు.వెంకటాపురం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గంప రాంబాబు.

# అరూరు పాల సంఘం చైర్మన్ గా నిమ్మల స్వామి ఎన్నిక



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జూన్ 22.భువనగిరి జిల్లా వలిగొండ మండలం అరూరు గ్రామంలో పాల సంఘం ఎన్నికలు నిర్వహించారు నూతన చైర్మన్ గా నిమ్మల స్వామిని, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిట్టెడి,జనార్ధన్ రెడ్డి, నాయకులు బందారు నరసింహారెడ్డి, వలిగొండ మండల ఓబీసీ సెల్,అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి,మాజీ సర్పంచ్ జినుకల దానయ్య,సింగిల్ విండో డైరెక్టర్ ఆవులస్వామి, మత్స్యగిరిగుట్ట ధర్మకర్త బండి రవికుమార్, ఆవుల అంజయ్య, కోయగుర మధు, సింగనబోయిన కృష్ణ,పాల సొసైటీ మాజీ చైర్మన్లు రెబ్బస్ సత్యనారాయణ, జకిడి నర్సిరెడ్డి, డైరెక్టర్లు,బుర్ర శ్రీశైలం, పెద్దిటి మురళీధర్ రెడ్డి,రెబ్బస్,సత్తయ్య,, వల్లపు హరికృష్ణ, చాడ అందాలు, ధోతి చంద్రమ్మ, గొడ్డటి కిష్టయ్య, మేడిగ చంద్రయ్య,ఎలక్షన్ ఆఫీసర్ గా పైళ్ల బూసి రెడ్డి, పురుమ అంజయ్య, తదితరులు పాల్గొన్నారు,

# వేములవాడ పట్టణ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు





**- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.**
**- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్.**
**లక్ష్మీపురం పెద్దమ్మ కాలనీలో పలు ఇండ్లు పరిశీలన,ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి హామీ.**

వేములవాడ, జూన్,22, తెలంగాణ పత్రిక.వేములవాడ పట్టణానికి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.ఆదివారం వేములవాడ పట్టణంలోని 3వార్డు లక్ష్మీపురం ,17 వార్డు శాస్త్రినగర్,18 వార్డు గాంధీ నగర్ లో 32 లక్షలతో సైడ్ డ్రైన్, సీసీ రోడ్లు మరియు సీసీ కల్వర్టుల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల సంక్షేమమే పరమావధిగా ముందుకు పోతున్నామని తెలిపారు..వేములవాడ పట్టణం రాజన్న ఆలయం రెండు కళ్ళలాగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు.ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని తెలిపారు.స్థానిక నాయకులు మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారని తెలిపారు.52 ఏళ్లుగా ఎదురుచూస్తున్న వేములవాడ పట్టణంలోని రాజన్న ఆలయం ముందు రోడ్డు విస్తరణ విప్ నాయకత్వంలో ముందు అడుగు పడినట్లు తెలిపారు.ఇప్పటికే వందల కోట్లతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారని అన్నారు.రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి ఆశీర్వాదాలు అందజేయాలని పేర్కొన్నారు.

# మోడీ ప్రభుత్వంలో దేశం సురక్షితం బిజెపి నాయకులు



మేడ్చల్ జూన్ 22 (తెలంగాణ పత్రిక):– 11 సంవత్సరాల మోదీ పాలన మరియు మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యునిగా ఈటల రాజేందర్ ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా వికసిత్ భారత్ సంకల్ప సభలో బిజెపి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని మోదీ 11 సంవత్సరాల పాలనలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని దీని దేశ ప్రజలు లబ్ధి పొందుతున్నారని దేశ ప్రజలకు ఉపయోగపడే మరెన్నో సంక్షేమ పథకాలు మోదీ తీసుకురావాలని కోరుకుంటున్నాం అన్నారు. మోదీ ప్రభుత్వంలో దేశం సురక్షితంగా ఉందని దేశ ప్రజలు మోదీ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. అలాగే మేడ్చల్ ఎంపీగా ఈటెల రాజేందర్ సంవత్సరం కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా.ఈటల రాజేందర్ పై నమ్మకంతో ఎంపీగా గెలిపించిన ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు తీర్చే నాయకుడిగా పేరుగాంచిన ఈటెల రాజేందర్ మేడ్చల్ జిల్లాకు మరి ఎన్నో సేవలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు కిషన్ రావు, మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు పాతూరి ప్రభాకర్ రెడ్డి, జగన్ గౌడ్, మేడ్చల్ మున్సిపాలిటీ బిజెపి ప్రధాన కార్యదర్శులు కానుకుంటి వంశీ విజయ్ వంజరి, జకట ప్రేమ్ దాస్, మేడ్చల్ మున్సిపాలిటీ బిజెపి కార్యదర్శులు దోసడి రామచంద్ర రెడ్డి, బండి విష్ణు గౌడ్, జకట బాబు రాజు, విష్ణు, అవినాష్ చారీ, రాఘవ రెడ్డి, మరిగల ప్రణయ్, కానుకంటి భరత్ వంజరి, సకరబోయిన వెంకటేష్, ధాత్రిక లక్ష్మణ్ వంజరి, సౌదామణి నరేందర్, డీ.సాయి, బొజ్జ వంశీ రెడ్డి, హేమలత రెడ్డి, అనిత, దగ్గు రాజు, ఈశ్వర్ కురుమ, జకట బాలకృష్ణ, బొక్క సురేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట శనిటరీ ఇన్స్పెక్టర్ నుండి కమిషనర్ గా పదోన్నతి పొందిన బానోత్ నాగరాజు



నర్సంపేట జూన్ 22:నర్సంపేట మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించిన బానోత్ నాగరాజు గత ఆరు సంవత్సరాలనుండి నర్సంపేట ప్రాంత ప్రజలతో మమేకమై ఏ విధమైన పనిని నొప్పించకుండ మున్సిపాలిటీలో ఎటువంటి సమస్య ఉన్న తన సమస్య గా భావించి ఏ సమస్య ఉన్న క్షణం లోనే తీర్చే మహానుభావుడు శానిటేషన్ ఇన్స్పెక్టర్ అయినా నాగరాజు ఈ రోజు అశ్వరావుపేట మున్సిపాల్ కమిషనర్ గా పదోన్నతి పొందడం గర్వ కారణం అలాంటి వ్యక్తిత్వం ఉన్నటువంటి వ్యక్తిని కోల్పోతున్నదుకు నర్సంపేటప్రాంత ప్రజలు మరియు ఇతర సిబ్బంది కి తీరని లోటని భావిస్తున్నారు. అందుకు నాగరాజు మాట్లాడుతూ నర్సంపేట ప్రాంత ప్రజలు మరియు నా సిబ్బంది, నా తోటి మిత్రులకు ఎల్లవేళల అందుబాటులో ఉంటానని నర్సంపేట ప్రాంత ప్రజలు సల్లగా ఉండాలని అమ్మ వారు గుంజేడు ముసలమ్మా కు దర్శించుకున్నారు.

Editor, Printer, Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1, Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar-500001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdi and Dist: Karimnagar-505001, Telangana State. Editor: B.VENKATESHAM, Cell: 8341110 143